

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 20 అక్టోబర్ 2023 16 పేజీలు


## ఓటర్ ఎపిక్ కార్డ్స్‌ప్రింట్ త్వరగా పూర్తిచేయుటకు చర్యలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ఓటర్ ఎపిక్ కార్డ్స్ ప్రింట్ త్వరగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారులతో

2లో..

16వ పేజీలో...

## సింగరేణి కార్మికుల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ



- గనుల ప్రవేటీకరణకు మద్దతు తెలిపింది బిఆర్ఎస్ ఎంపీలే...
- తాడిచర్ల ఓపెన్‌కాస్టులో కేసిఆర్ కుటుంబానికి వాటా....
- నైనీ బ్లాక్ ప్రవేటీకరణను అడ్డుకున్నది కాంగ్రెస్ మాత్రమే.....
- 10 ఏండ్ల గోస మళ్లి రావద్దంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి....
- కేటికే 1వ గని గేట్ మీటింగ్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19, ప్రభాతవార్త*
సింగరేణి కార్మికుల పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు ముందుండి పోరాట, ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు సకల జనుల సమ్మెలో పాల్గొని బొగ్గు ఉత్పత్తి చేపట్టనందున అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిందని అన్నారు. సింగరేణిలో కార్మికుల వైపు కేసిఆర్ బిడ్డ కవిత సంఘంకు అద్యక్షురాలుగా కొనసాగుతుండగా, ప్రభుత్వం వైపు కేసిఆర్ ఉండి కార్మికులకు అవసరమైన హక్కులను అడిగితే పట్టించుకోవటం లేదన్నారు. అమలులో అచరణలో సాధ్యకాని డిమాండ్లు కార్మికులు కోరటం లేదని, సింగరేణిలో 8 ఏండ్ల పాటు ఒకే ఐఏఎస్ కొనసాగుతున్నాడని, సింగరేణిలో ఎక్కడ పొక్కలు..



వివరాలు 2లో..

## బీజేపీపై పోరాడేది దేశంలో... నేనొక్కడినే

- కేసిఆర్ సర్కార్ ఓడిపోవటం పక్కా...
- కాటారం సెంటర్‌లో రాహుల్‌గాంధీ రోడ్‌షో
- భారీగా తరలివచ్చిన ప్రజలు
- ఇసుకపోస్తే రాలనంతగా వచ్చిన జనం



2లో..

*కాటారం, అక్టోబర్19, ప్రభాతవార్త*
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగణన ప్రోగ్రాం చేపడుతామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం కార్నర్ మీటింగ్‌లో ఆయన...

## ప్రచారంలో దూకుడు పెంచిన పార్టీలు



- ప్రజా ఆశీర్వాద సభలతో బిఆర్ఎస్
- విజయ బేరి, బస్సు యాత్ర సభలతో కాంగ్రెస్
- బీసీ సీఎం జపంతో బిజెపి
- పార్టీలకు నిషితంగా పరిశీలిస్తున్న ఓటర్లు

2లో..

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కథన రంగంలో విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో పార్టీలు దూకుడు పెంచాయి. ప్రజా ఆశీర్వద బహిరంగ సభలతో అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసి ప్రచారంలో ముందంజలో ఉండగా బిఆర్ఎస్‌కు దీటుగా కాంగ్రెస్ విజయభేరి రాహుల్‌బస్సు యాత్ర సభల పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం, బీసీ సీఎం జపంతో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేయాలనే యోచనలో కసరత్తు చేస్తుంది. అధికార టిఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించడమే...



2లో..

## ఏసీబీకి చిక్కిన జిల్లా పరిశ్రమల అధికారి

**15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం**

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19, ప్రభాతవార్త*
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల అధికారి గంగాధర శ్రీనివాస్ రూ. 15 వేలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా మల్లంపల్లికి చెందిన గుగులోత్ లచ్చిరాం గత సంవత్సరం అశోక్‌లైలాండ్ వాహనంను రూ. 53 లక్షలకు జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా కొనుగోలు చేశారు. ఈ క్రమంలో జిల్లా..

## నగదు సరఫరాపై పకడ్బందీ నిఘా ఉండాలి

**-జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్**



16లో..

*మహబూబాబాద్, అక్టోబర్19, ప్రభాతవార్త*
ఎన్నికల దృష్ట్యా గ్రామా లు, పట్టణాల్లో జరిగే నగదు సరఫరాపై పకడ్బందీగా నిఘా ఉంచి అక్రమంగా రవాణా అవుతున్న నగదును సీజ్ చేయాలని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ అన్నారు. గురువారం టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. రోజువారిగా విస్తృతంగా వాహన తనిఖీలు...

# ప్రచారంలో దూకుడు పెంచిన పార్టీలు

**మొదటి పేజి తరువాయి :**

అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో మొదటి విడుత ప్రచారాన్ని మంత్రి హరీష్‌రావు, కేటిఆర్‌లు పూర్తి చేయగా గులాబి అధినేత సీఎం కేసిఆర్ రెండో విడుత బహిరంగ సభలలో పాల్గొంటూ కారు పార్టీలో జోష్ నింపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి విడుతలో 55 మంది అభ్యర్థులను ప్రకటించి రెండవ జాబిత విడుదల కోసం గెలుపు గుర్రాల అభ్యర్థిత్వాలపై కసరత్తుచేస్తు మరో రెండు రోజుల్లో అభ్యర్థులను ప్రకటించనుంది. కాగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా రెండవ జాబితాలో ఖరారు చేసే అభ్యర్థులకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల కార్డులను గడప గడపకు తీసుకెళుతూ నియోజకవర్గంలో అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న ఆశావాహులు తమ క్యాడర్‌తో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఓ వైపు కాంగ్రెస్‌లో టిక్కెట్ల కేటాయింపులపై సీనియర్ల అలకలతో పాటు తమ నాయకునికే సీటు కేటాయించాలనే ఆశావాహుల అనుచరులు కాంగ్రెస్ గాంధీభవన్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతూనే కాంగ్రెస్‌కు వస్తున్న ప్రజా ఆదరణతో పాటు ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతలో ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి




రావడం ఖాయమనే సంకేతాలు వెలువడు తుండటంతో పాటు సర్వేలన్ని కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపుతుండటంతో బిఆర్ఎస్‌లో టిక్కెట్లు ఆశించిన నేతలంతా కాంగ్రెస్‌లో చేరుతుండటంతో పాటుగా రాహుల్ ప్రియాంక యాత్రలు కాంగ్రెస్‌లో కథనోత్సవాన్ని నింపుతున్నాయి. ప్రచారంలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణ బిజెపి పార్టీ రేపో మాపో మొదటి జాబితా విడుదలపై కసరత్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు అత్యధిక సీట్లు కేటాయిస్తామని బీసీనే ముఖ్యమంత్రి చేస్తామనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలనే వ్యూహాన్ని ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతుంది. కాగా బిజెపి అగ్రనేతలను సైతం సభలకు ఆహ్వానిస్తూ తెలంగాణపై కాశాయ జెండా ఎగురవేయాలనే బిజెపి యోచిస్తున్నప్పటికి పోటీ మాత్రం బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే గట్టి పోటి నెలకొంటుందనే అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులతో పాటు ప్రజల్లో వెలువడుతున్నాయి. బిజెపి కాంగ్రెస్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలను ప్రజలు ఏ పార్టీ మేనిఫెస్టోను ఆదరిస్తారో ఆసక్తికరంగా మారింది. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలను ప్రకటించగా కాంగ్రెస్ మాత్రం నాలుగు స్థానాలను ప్రకటించింది. బిజెపి పార్టీ మాత్రం ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలో ఏ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయకపోవడం అటు కాంగ్రెస్ ఇటు బిజెపి క్యాడర్‌లలో నిరుత్సా హంతో ఉన్నారు. కాగా ప్రచారంలో దూ సుకెళుతున్న పార్టీలు తమ గెలుపు కాయమని భావిస్తు న్నప్పటికి ఓటర్లు మాత్రం పార్టీల ప్రచారాన్ని నిశితంగా పరిశీ లిస్తున్నారు. ప్రజల నిశబ్ధ విప్లవం ఏ పార్టీకి మేలు జరుగుతుందో వేచి చూడాలి.

# బీజేపీపై పోరాడేది దేశంలోనే నేనొక్కడినే

**మొదటి పేజి తరువాయి :**

ఆయన ప్రసం గించారు. దేశంలో కులాల వారిగా గణాంకాలు చేపట్టాలని కాంగ్రేస్ పార్టీ డిమాండ్ చేస్తుందని, అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ కోటరీలో ఉన్న వారిలో 5 శాతం మంది కూడా ఓబీసీ అధికారులు లేరని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా కులగణన చేపేట్టేందుకు సుముఖంగా లేదని విమర్శించారు. దేశంలో కాంగ్రేస్ అధికారంలో ఉన్న కాంగ్రేస్ పార్టీ అన్ని రాష్ట్రాల్లో కూడా కులగణన కార్యక్రమం నిర్వహిస్తుందని ఇదే పద్దతిన తెలంగాణలో కూడా అధికారంలోకి రాగానే





అవలంబిస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి కాంగ్రేస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రంను ప్రకటించిందని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఒకే కుటుంబం అధికారాన్ని అనుభవిస్తూందని, అవినీతికి పాల్పడుతూ అరాచకపాలన కొనసాగిస్తుందని రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. పేద ప్రజల సంక్షేమాన్ని, అభివృద్దిని కోరుకుంటుంటే తెలంగాణలో సీఎం కేసిఆర్ ప్రజలకు దూరంగా వెళ్లిపోతున్నారని దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బిఆర్ఎస్ మరో ఎంఐఎంతో జతకట్టి ఒకే తాను ముక్కల్లాగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. తాను ప్రజా సంక్షేమం కోసం భారత్ జోడో యాత్ర చేపట్టి దేశ వ్యాప్తంగా ప్రజా సమస్యలను గుర్తించామని, రాబోయే రోజుల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో ఎన్నికల్లో సైతం ప్రజల ఆదరాభిమానాలు కాంగ్రేస్ పార్టీ వైపు ఉందని, రాబోయేది కాంగ్రేస్ శఖం అని రాహుల్ పునరుద్ఘాటించారు. కేసిఆర్ కుటుంబం అనేక అవినీతికి పాల్పడుతూ కోట్లాది రూపాయల సంపదను దోచుకుంటుందని దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలపై కేసిఆర్ కుటుంబంపై ఈడీ, సీబీఐల చేత అవినీతి అరాచకాలపై ఎందుకు విచారణ చేపట్టడం లేదన్నారు. రాబోయే రోజుల్లో అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపడతామని, ప్రజా సంపదను దోచుకున్న వారిని వదిలిపెట్టేది లేదని అన్నారు. తాము ప్రజాయాత్రలో ప్రజలతో మమేకమై ఉంటుంటే సహించలేని బీజేపి పార్టీ తన పార్లమెంట్ సభ్యత్వంను సైతం రద్దు చేసిందని అయినప్పటికి ప్రజల వెంట తాము ఉన్నామని వెల్లడించారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ దేశ ప్రజలతో ఉన్న సంబందం కుటుంబ పరివార




బందం అని రాజకీయ బందం కాదని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీ పధకాలతో అధికారాన్ని అందుకోబోతున్నామని, ప్రజలకు సేవలను అందించుటకు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం కావాలంటే హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని రాహుల్‌గాంధీ కోరారు. కార్యక్రమంలో భాగంగా రాహుల్‌గాంధీకి మంధని ఎంఎల్‌ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాదరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయం చాయచిత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రేస్ పక్షనేత మల్లు భట్టివిక్రమార్క, మండల కాంగ్రేస్ అద్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ అద్యక్షులు చీమల సందీప్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపిపి సీర్ల తిరుమల, బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు కోట రాంబాబుగౌడ్, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, మహిళా కాంగ్రేస్ అద్యక్షురాలు జాడీ మహేశ్వరి, పీసీసీ ఉపాద్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, మహాదేవ్‌పూర్



ఎంపిపి బాన్సువాడ రాణిబాయ్, మహాముత్తారం జడ్పీటీసీ లింగమల్ల శారద, కుంభం స్వప్నరెడ్డి, రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుబాక సుజాత శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు. జిల్లా సరిహద్దులోని మంధని నియోజక వర్గం మేడిపల్లి నుంచి కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. దారి పోడువునా మహిళలు కోలాటాలు, ప్రదర్శనలు చేస్తూ మంగళ హారతులతో పూల వర్షం కురిపించారు.

## ఓటర్ ఎపిక్ కార్డ్స్‌ప్రింట్ త్వరగా
# పూర్తిచేయుటకు చర్యలు

**మొదటి పేజి తరువాయి :**



కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల అధికా రులతో ఓటర్ ఎపిక్ కార్డ్స్, ఎలక్షన్ సంబంధిత అంశాలపై గూగుల్ మీట్ సమావేశం నిర్వ హించారు. జిల్లా నుంచి ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ ఓటర్ ఎపిక్ కార్డ్స్ ప్రింట్ త్వరగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకోవాలని ఎన్నికలకు సంబంధించిన అన్నివిషయాలు వెంట వెంటనే పూర్తిచేసి నివేదికను సమర్పించాలని కోరారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ ఎపిక్ కార్డ్స్ ప్రింట్ త్వరగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించిన అన్నివిభాగాల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు నిత్యం శిక్షణ తరగతులు, తనిఖీలు నిర్వహించి అప్రమత్తం చేసి అన్నివిధాల సిద్దంగా ఉన్నామని జాయింట్ సెక్రటరీకి ఆయన వివరించారు. గూగుల్ మీట్‌లో స్వీఫ్‌నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన జిల్లా
# పరిశ్రమల అధికారి

**మొదటి పేజి తరువాయి :**



ఈ క్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్ ఇందుకు గాను లచ్చిరాం నుండి మొదట యాబై వేలను తీసుకోగా మరో 60 వేలు కావాలని డిమాండ్ చేశారు. దీంతో దిక్కుతోచని లచ్చిరాం వరంగల్‌లోని ఏసీబీ కార్యాలయంలో సంప్రదించారు. గురువారం రూ. 15 వేలు జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్‌కు లంచం ఇస్తుండగా తాము పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ ఏసీబీ కోర్టులో హాజరు పరుచుతామని తెలిపారు.

# భోగ్‌బాండార్ ఉత్సవాలకు హజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

మహాముత్తారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంలోని శ్రీ హేమసాత్ మహరాజ్ ఆలయంలో లంబాడీల సాంప్రదాయ భోగ్ బండారో ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పాల్గొన్నారు. గురువారం ఉత్సవాలకు హజరైన ఆయనకు గ్రామ పెద్దలు, ఆలయ పూజారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ హేమసాత్ మహరాజ్‌ను సందర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, రైతు మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, మార్కెట్ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, సర్పంచ్ గంట వనజ-కొండల్‌రెడ్డి, ముక్కెర నవీన్ గౌడ్, యూత్ అధ్యక్షుడు జైపాల్ నాయక్, నాయకులు జగన్ నాయక్, బోడ బాలాజీ, రాంకు నాయక్ పాల్గొన్నారు.

# త్రిశక్తి ఆలయంలో అమ్మవారికి గాజుల అర్చన

కోరుట్ల, ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని త్రిశక్తి మాతాలయంలో గణేశ నవదురా మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి గాజులతో అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, తమకు సౌభాగ్యం కల్పించాలని అమ్మవారికి వేడుకున్నారు. ఈ కార్యక్ర మంలో గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, అధ్యక్షుడు కటుకం గణేష్, ఉపాధ్యక్షుడు తాటిపాముల రమేష్, కార్యదర్శి గజ్జల శంకర్, నాయకులు పోతని రాజేశం, ప్రభాకర్, గంగారాం, రాజేశ్వర్, కృష్ణస్వామి, గోపి, సత్యనారాయణ, రమేష్, అర్చకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీదుర్గామాతాలయంలో...

పట్టణంలోని కళాశాల మైదానం సమీపంలోని శ్రీదుర్గా మాతాలయంలో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదుర్గామాతకు దాతలు వాసం శివప్రసాద్- భారతి, రణదీర్-సుస్మిత, బాస శ్రీనివాస్‌రావు -లక్ష్మీ నివాసం నుండి వెండి చీర, వెండి కిరీటంతో స్థానిక ఐబిరోడ్, వివేకానందం రోడ్, అయిలాపూర్ దర్వాజ, కళాశాల మైదానం మీదుగా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి అలంకరణ చేశారు. ఆలయంలో అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి**

**ప్యాక్స్ చైర్మన్ డా.రాజసుమన్ రావు**

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లి,గుంజపడుగు గ్రామాల్లో సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ, ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్యాక్స్ ఫోరంల అధ్యక్షుడు డా.రాజ సుమన్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీ గ్రామ శాఖల అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాజసుమన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆసరాగా నిలిచాయని, అదేవిధంగా కెసిఆర్ బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చడానికి ఎంతో ముందు చూపుతో ఆలోచిస్తూ బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రవేశపెట్టారని ఈ మ్యానిఫెస్టో ప్రతి పేదింటి వారికి ఉపయోగపడే విధంగా రూపొందించారని తెలిపారు.అలాగే మన కెసిఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుందని,రాబోయే ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మన ప్రియతమ నాయకులు ఓటమి ఎరుగని నాయకుడు,ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న బడుగు బలహీన వర్గాల



ఆశాజ్యోతి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దానికోసం మనమందరం ఈ 40 రోజులు సైనికుల్లాగా పనిచేయాలని అన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి ఎలాగైతే మెజార్టీతో ఇచ్చి గెలిపించుకున్నామో దానికి రెట్టింపు మెజార్టీ ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, కొత్త,పాత అనే బేధం లేకుండా అందరూ కలిసిమెలిసి,ఊర్లో ప్రతి ఇంటికి మన ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు తెలపాలని,ప్రతి ఒక్కరినీ కలుపు కొని పని చేయాలని, రాబోయేది మన ప్రభుత్వమే, కాబట్టి పనులు చేసేది మేమె అని ప్రజలకు నమ్మకం,ధైర్యం భరోసా ఇవ్వాలని,ఇన్నిరోజులు ఈశ్వరన్న మనకు సేవా చేసాడు ఇప్పుడు మనం సైనికుల్లాగా పనిచేసి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, మోహన్,కసాని గంగాధర్,కట్ట మల్లేష్, బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు క్యాతం రవీంధర్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎరవేని రమేష్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,సర్పంచ్‌లు రవి,సుజాత -రాజ్‌కుమార్, ఎంపిటిసి తూర్పటి రవి,ఉపసర్పంచ్ చంద్రశేఖర్, ప్యాక్స్ డైరెక్టర్ జలేంధర్,గ్రామ శాఖల అధ్యక్షులు తూర్పాటి అంజన్న,చంద్రన్న,యూత్ అధ్యక్షులు పత్రి గాంధీ,ఒరగంటి మణిసాయి,సీనియర్ నాయకులు నవ్వ అంజన్న,నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దామోదర్ కొలుముల యాదవ్ ఎన్నారైని కలిసిన యాదవ సంఘం నాయకులు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మానవ సేవయే మాధవ సేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ధర్మారం మండలం కొత్తూరు గ్రామ వాస్తవ్యులు కొలుముల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ కెనడా నుండి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గొర్రెల కాపల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్,యాదవ సంఘం రాష్ట్ర నాయకులు ఎలుక భగవాన్ యాదవ్,ముచ్చర్ల కొమురయ్య యాదవ్,ధర్మారం మండల యాదవ సంఘం నాయకులు జంగ మహేంధర్ యాదవ్,సంగ రంజిత్ యాదవ్,జెల్ల సంపత్‌యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో యాదవుల సమస్యలు,పరిస్థితుల గురించి, రాజకీయ పార్టీల పరిస్థితుల గురించి చర్చించారు.ధర్మపురి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలుపోటములను శాసించే స్థాయిలో యాదవ జనాభా ఉన్నప్పటికీ ఆయా రాజకీయ పార్టీల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని,నవంబర్ మొదటి వారంలో ధర్మపురి నియోజకవర్గ యాదవ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించారు.

## స్కంద మాత రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు దుర్గాదేవి అమ్మవారికి అభిషేకం నక్షత్ర హారతి,భవానీ దీక్ష స్వాములతో మండపం కిటకిటలాడింది.మాతలు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం అమ్మవారికి సమర్పించారు.అనంతరం భక్తులకు అల్పాహారం అందించడం జరిగింది.పంచమి సందర్భంగా అమ్మవారికి అతి ప్రీతికరమైన బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.విచిత్ర వేషధారణతో పోతురాజుల,తాటాకీ,పెద్దపులుల విన్యాసాలతో విశేష జనవాహిలి మధ్య బోనాల పండుగ,దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.కనకదుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద లారీ ఢీకొని ఒక వృద్ధురాలు కాలును కోల్పోయింది. శాయంపేట మండలం ప్రగతీ సింగారం గ్రామానికి చెందిన తల్లా సారమ్మగా గుర్తించారు. గురువారం జరిగిన సంఘటనలో ఆ వృద్ధురాలు అంపశయ్యపైకి వెళ్లాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. రోడ్డు ప్రమాదానికి గురైన సమయంలో రూ.100 నోటు బిగిసి పట్టుకోవడం పలువురిని కలచివేసింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది చికిత్స నిమిత్తం స్థానక ప్రభుత్వ ఆసుపత్రికి తరళించి ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హన్మకొండకు తరళించారు.

### ప్రతి కార్యకర్త సైనికుడిలా ఉద్యమించాలి

దుగ్గొండి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం కృషి చేయాలని నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని స్వామిరావుపల్లి గ్రామంలో గురువారం సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చేయి చేయి కలిపి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబరగొండ సుమలత నరేందర్, నాయకులు మోర్తాల మలహాల్‌రావు, వినయ్, సంతోష్, రమేష్, పవన్, కిషన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

స్థానిక విద్యానగర్‌లోని రామాలయం ప్రాంగణంలో నారాయణి దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారులతో ఏర్పాటు చేసిన భరతనాట్య,కూచిపూడి కళా ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కచ్చు హరీష్,ఠాకూర్ ప్రభాత్‌సింగ్,కటోరి వంశీకృష్ణ,మామిడి ప్రసాద్,ఆలయ ప్రధాన అర్చకులు రంజిత్ ఆచార్య,నాట్య గురువు బొమ్మిడి నరేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

### సమాచారం చట్టం జిల్లా అధ్యక్షుడిగా అక్కపెల్లి రవీంధర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన అక్కపెల్లి రవీంధర్‌ను సమాచారం చట్టం జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు సమాచార చట్టం నేషనల్ అధ్యక్షులు బండి పట్టాభి నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రవీంధర్ మాట్లాడుతూ జిల్లాలో మరిన్ని సమాచారం,కార్యక్రమాలు,ప్రజలను చైతన్యవంతులు చేయడంలో ముందు ఉంటానని అన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు యువకులు చేరిక

ఎండపల్లి,ప్రభాతవార్త :

ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామంలోని యాదవ సంఘంకు చెందిన పలువురు కులపెద్దలు,యువత గురువారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ముంజంపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగారెడ్డి,వెల్గటూర్ సర్పంచ్ మురళి,బాపయ్య, సతీష్, మహేష్, రాజయ్య,పున్నీ,పర్వతాలు,నగేష్,, తదితరులు పాల్గొన్నారు.

### జీవన్‌రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని 14,16వ వార్డు నుండి కూసరి మల్లయ్య ములసపు గంగారెడ్డి కొత్తపల్లి గంగాధర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రాబోయే ఎన్నికల్లో విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలని జీవన్‌రెడ్డిదిశా నిర్దేశం చేశారు.

# బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

-కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

-నూతన ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాజన్న నాయక్



గోవిందరావు పేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండల కేంద్రంలో గురువారం, బారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని త్యాగరాజు ఆధ్వర్యంలో భూత్ అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వరరావు హాజరైవీరి చేతుల మీదుగా, ములుగు జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులుగా సంసోత్ రాజన్న నాయక్‌కి నియామక పత్రాన్ని అందజేశారు. సందర్భంగా రాజన్న నాయక్ మాట్లాడుతూ..తనపై ఉంచిన బాధ్యతను బిజెపి పార్టీ అభివృద్ధి కోసం, కష్ట పడతానని అన్నారు. కార్యకర్తలకు అందుబాటు లో ఉండి, కార్యకర్తల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ ప్రజా సమస్యలపై నాయకులు కార్యకర్తలు సహాయ సహకారంతో నా శక్తి మేరకు పనిచేస్తానని తెలియజేశారు. అదేవిధంగా నన్ను, ములుగు జిల్లా ఎస్టీ మోర్చా ఉప అధ్యక్షులుగా నియమించడానికి కృషిచేసిన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావుకి, జిల్లా పార్టీ అధ్యక్షుడు చింతపూడి భాస్కర్ రెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులకి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులకు, గ్రామ నాయకులకు కార్యకర్తలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్ననని రాజన్న నాయక్ అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రహల్లాద్, అజ్మీర కృష్ణవేణి నాయక్, తాటి కృష్ణ, రాజు నాయక్, ములుగు అసెంబ్లీ కన్వీనర్ బలరాం, తక్కలపల్లి దేవేందర్ రావు, రాజు నాయక్, మద్దినేని తేజ రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుక స్థల పరిశీలన



కోరుట్ల, ప్రభాతవార్త

ఈ నెల 21న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుక స్థలాన్ని భారత జాగృతి రాష్ట్ర నాయకులు కుమారస్వామి గురువారం పరిశీలించారు. ఆయన వెంట పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, జాగృతి విద్యార్థి విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కొండ యుగేందర్, బీఆర్ఎస్ నాయకులు సేనాపతి, నీలి శ్రీనివాస్, నాగరాజు, రాజ్‌కిషన్‌లున్నారు.

## రాజ్యాధికారం గర్జనను విజయవంతం చేయాలి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

ఈ నెల 21న జరిగే బహుజన రాజ్యాధికారం గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ నెల 21న శనివారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మినీ స్టేడియంలో శనివారం సాయంత్రం నిర్వహించే బహిరంగ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణ ప్రజలు, యువకులు, విద్యార్థులు మేధావులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కన్వీనర్ జాగర్ల రోజారాణి, కార్మిక విభాగం అధ్యక్షుడు తెడ్డు శేఖర్, పట్టణాధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్, మారంపల్లి శ్రీధర్, నవీన్, చిరంజీవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనాలపై ఊరేగిన శ్రీవారు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణం లోని శ్రీవేంకటేశ్వ రాలయంలో స్వామివారు, స్థానిక అష్టలక్ష్మీ ఆలయంలో శ్రీవారు హంస వాహ నాలపై ఊరేగారు. స్వామి వారు రథయాత్రకు పెద్ద సంఖ్యలో మహి ళ భక్తులు పుర వీధుల గుండా మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీవేం కటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు

## రాహుల్‌గాంధీ బస్సు యాత్రకు తరలిరావాలి



కోరుట్ల, ప్రభాతవార్త

ఏఐసీసీ జాతీయ మాజీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యు డు రాహుల్‌గాంధీ కోరుట్ల నియోజక వర్గంలో శుక్రవారం చేపట్టే బస్సు యాత్రకు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ బస్సు యాత్రలో రాహుల్‌గాంధీతో పాటూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడు బట్టి విక్రమార్క, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొననున్నారన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌లతో పాటూ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పోతారం గ్రామంలో బిఆర్ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా, వారికి కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు చెలుకల జితేందర్ యాదవ్, వెంకట్రాజం, గాదం శ్రీనివాస్, దుండె రాజేశం తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు కేపీఎస్ విద్యార్థులు ఎంపిక



కోరుట్ల, ప్రభాతవార్త

మెట్‌పల్లి పట్టణంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కేపీఎస్ విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ గుద్దేటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2కిలో మీటర్ల విభాగంలో 8వ తరగతి విద్యార్థినీ వై.వనజ మొదటి స్థానం, 9వ తరగతి విద్యార్థి జి.సారిక రెండవ స్థానం సాధించింది. 3కిలోమీటర్ల విభాగంగా పి.హరిణి రెండవ స్థానం, వైష్ణవి మూడవ స్థానం, 2వందల మీటర్ల విభాగంలో హర్షవర్ధిని రెండవ స్థానం సాధించారు. వీరిలో వై.వనజ 2కిలోమీటర్ల విభాగంగా మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికైనట్లు వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటేశ్, పీఈటీ శంకర్, అధ్యాపక బృందం అభినందించారు.

## పర్మినెంట్ సంఘాలకు కాంట్రాక్టు కార్మికులు కనిపించడం లేదా



గోదావరిఖని, ప్రభాతవార్త.

పర్మినెంట్ కార్మికులకు లాభాల వాటా, పండగ అడ్వాన్స్ కోసం తెగ ఆరాటపడ్డ పర్మినెంట్ కార్మిక సంఘాలకు కాంట్రాక్టు కార్మికులు కనిపించడం లేదా అని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సింగరేణి గడించే లాభాల వాటాలో కాంట్రాక్టు కార్మికుల పాత్ర కూడా ఎంతో ఉందని అన్నారు. అలాంటి కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ సంఘాలు సవితి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ఎవరి దయా దాక్షిణ్యాలపై కాకుండా పోరాటాలను నమ్ముకొని ముందుకు సాగాలని, శ్రమదోపిడీకి ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్న సింగరేణి యాజమాన్యంపై ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రంగు సంపత్‌గౌడ్‌కు బీఎస్పీ సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలపరిధిలోని కొండపల్కల గ్రామానికిచెందిన బీఎస్పీ రాష్ట్ర నాయకుడు రంగు సంపత్‌గౌడ్ గౌడసంఘ విభాగంలో రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి బిఎస్పీ పార్టీ సిద్ధాంతాలు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారి ఆశయాలకు ఆకర్షితులై ఇటీవల ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. బీఎస్పీ పార్టీలో చేరిన సంపత్‌గౌడ్‌కు మండల నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలె బీఎస్పీ అభ్యర్థి నిషాని రామచంద్రం, నియోజకవర్గం అధ్యక్షుడు బోయిని ప్రభాకర్, బిఎస్పి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.






# ప్రచారంలో దూకుడు పెంచిన పార్టీలు

-ప్రజా ఆశీర్వాద సభలతో బిఆర్ఎస్
-విజయబేరి, బస్సుయాత్ర సభలతో కాంగ్రెస్
-బీసీ సీఎం జపంతో బిజెపి
-పార్టీలకు నిషితంగా పరిశీలిస్లున్న ఓటర్లు



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కథన రంగంలో విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో పార్టీలు దూకుడు పెంచాయి. ప్రజా ఆశీర్వద బహిరంగ సభలతో అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసి ప్రచారంలో ముందంజలో ఉండగా బిఆర్ఎస్‌కు దీటుగా కాంగ్రెస్ విజయభేరి రాహుల్‌బస్సు యాత్ర సభల పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం, బీసీ సీఎం జపంతో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేయాలనే యోచనలో కసరత్తు చేస్తుంది. అధికార టిఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో మొదటి విడుత ప్రచారాన్ని మంత్రి హరీష్‌రావు, కేటిఆర్‌లు పూర్తి చేయగా గులాభి అధినేత సీఎం కేసిఆర్ రెండో విడుత బహిరంగ సభలలో పాల్గొంటూ కారు పార్టీలో జోష్ నింపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి విడుతలో 55 మంది అభ్యర్థులను ప్రకటించి రెండవ జాబిత విడుదల కోసం గెలుపు గుర్రాల అభ్యర్థిత్వాలపై కసరత్తుచేస్తు మరో రెండు రోజుల్లో అభ్యర్థులను ప్రకటించనుంది. కాగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా రెండవ జాబితాలో ఖరారు చేసే అభ్యర్థులకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల కార్డులను గడప గడపకు తీసుకెళుతూ నియోజకవర్గంలో అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న ఆశావాహులు తమ క్యాడర్‌తో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఓ వైపు కాంగ్రెస్‌లో టిక్కెట్ల కేటాయింపులపై సీనియర్ల అలకలతో పాటు తమ నాయకునికే సీటు కేటాయించాలనే ఆశావాహుల అనుచరులు కాంగ్రెస్ గాంధీభవన్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతూనే కాంగ్రెస్‌కు వస్తున్న ప్రజా ఆదరణతో పాటు ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతలో ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమనే సంకేతాలు వెలువడుతుండటంతో పాటు సర్వేలన్ని కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపుతుండటంతో బిఆర్ఎస్‌లో టిక్కెట్లు ఆశించిన నేతలంతా కాంగ్రెస్‌లో చేరుతుండటంతో పాటుగా రాహుల్ ప్రియాంక యాత్రలు కాంగ్రెస్‌లో కథనోత్సవాన్ని నింపుతున్నాయి. ప్రచారంలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణ బిజెపి పార్టీ రేపో మాపో మొదటి జాబితా విడుదలపై కసరత్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు అత్యధిక సీట్లు కేటాయిస్తామని బీసీనే ముఖ్యమంత్రి చేస్తామనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలనే వ్యూహాన్ని ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతుంది. కాగా బిజెపి అగ్రనేతలను సైతం సభలకు ఆహ్వానిస్తూ తెలంగాణపై కాశాయ జెండా ఎగురవేయాలనే బిజెపి యోచిస్తున్నప్పటికి పోటీ మాత్రం బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే గట్టి పోటి నెలకొంటుందనే అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులతో పాటు ప్రజల్లో వెలువడుతున్నాయి. బిజెపి పార్టీ మాత్రం ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలో ఏ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయకపోవడం అటు కాంగ్రెస్ ఇటు బిజెపి క్యాడర్‌లలో నిరుత్సాహంతో ఉన్నారు. కాగా ప్రచారంలో దూసుకెళుతున్న పార్టీలు తమ గెలుపు కాయమని భావిస్తున్నప్పటికి ఓటర్లు మాత్రం పార్టీల ప్రచారాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రజల నిశబ్ధ విప్లవం ఏ పార్టీకి మేలు జరుగుతుందో వేచి చూడాలి.

## అధ్యాపకుని కుటుంబానికి ఆర్థికసాయం చేసిన కేయూ కామర్స్ అధ్యాపకులు



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలోని ప్రైవేటుకళాశాలలో పనిచేస్తున్న కామర్స్ అధ్యాపకుడు గాదె నాగేశ్వరావు ఈనెల 9న ఆకస్మికంగా మరణించారు. ఒక మంచి వ్యక్తిని కోల్పోవడంతో సహచర కామర్స్ అధ్యాపకులు ఒకరికోసం అందరూ అందరి కోసం ఒకరు అనే నినాదంతో కేయూ పరిధిలోని వివిధ కళాశాలలోని కామర్స్ అధ్యాపకులు అందరూ ముందుకు వచ్చి వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థికసహాయం గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శశిదర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకుడు డా.మాదాసి కనకయ్య, పెండ్యాల సురేష్ ఆధ్వర్యంలో కామర్స్ అధ్యాపకులు అందరు కలిసి అతని కుటుంబానికి రూ.72,500 ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో డా.వి.నవీన్, ఎ.సురేష్, వేణుగోపాల్, జి.నాగరాజు, ఫణీంద్రకుమార్, రాజేంద్రప్రసాద్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**ప్రభాతవార్త ప్రతినిధి**
**వరంగల్, అక్టోబర్ 19 :**
గుండెపోటుతో మరణించిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. బాల్యమిత్రుడు మండల కేంద్రానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ ఐత యాకయ్య ఇటీవల గుండోపుటోతు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 1992-1993 పదవ తరగతి స్నేహితులు గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం, 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య స్నేహలతకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ మిత్రుని మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాటి శ్రీనివాస్‌రెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, యూసఫ్, మహబూబ్‌రెడ్డి, బిక్షపతి, కుమారస్వామి, ఐత సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**ప్రభాతవార్త ప్రతినిధి**
**వరంగల్, అక్టోబర్ 19 :**
మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో మాజీ ఆర్మీజవాన్ ఐత యాకయ్య మండలంలోని పెరికేడు గ్రామంలోని గుంటూరుపల్లిలో బిఆర్ఎస్ నాయకులు వీం గంధం సుబ్బారావు, పెరికేడు గ్రామానికి చెందిన కుట్టు శిక్షణ ట్రైనర్ గొడుగు స్వన్న ఇటీవల అనారోగ్యాలతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్‌లు చిన్నాల తారశ్రీరాజబాబు, గారే నర్సయ్య, ఎంపిటిసిలు బండి అనూష,ఆజబాబు, బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, మండల నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తి గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణి



**ప్రభాతవార్త ప్రతినిధి**
**వరంగల్, అక్టోబర్ 19 :**
మండలంలోని పోతిరెడపల్లి గ్రామంలో గురువారం శివశక్తి గోశాల ఆధ్వర్యంలో పది మంది నిరుపేద రైతులకు 20 లేగ దూడలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అద్యక్షులు మహేష్ అగర్వాల్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గోవులను పెంచడం వలన వాలన వాటి నుంచి వచ్చే మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. గోవులను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లు తెలిపారు. రైతులు గోవులను పెంచే విధానంలో చూపిస్తున్న ఆరణను బట్టి గోవులను తీసుకోవడానికి ముందుకు వస్తున్నానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్, గ్రామ సర్పంచ్ లకావత్ సమ్మక్క భాస్కర్, గోశాల ప్రతినిధులు, మాంజా భాస్కర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలను ప్రారంభించిన పర్వతగిరి ఎస్ఐ



**ప్రభాతవార్త ప్రతినిధి**
**వరంగల్, అక్టోబర్ 19 :**
మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పర్వతగిరి ఎస్ఐలు వీరభద్రరావు హాజరై ఆర్చరీ విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ పోటీలకు వివిధ మండలాల నుండి ఆర్చరీ క్రీడాకారులు సుమారు 60 మందికి పైగా పాల్గొన్నారు. ఈ పోటీలలో ఆర్‌డీఎఫ్ విద్యార్థులు రికర్వ్ విభాగంలో పది మంది ఇండియన్ రౌండ్ విభాగంలో 11 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 21, 22వ తేదిన కొల్లూరు ప్రాంతంలో జరగనున్నాయి. వీరికి కళశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఆర్చరీ కోచ్ చందులాల్, కళాశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఓటుకు పదివేలు ఇచ్చిన బీఆర్ఎస్ ఓటమి ఖాయం

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**
పరకాల నియోజకవర్గంలో ఓటుకు పదివేలు ఇచ్చిన పరకాలలో బిఆర్ఎస్ ఓటమి ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని జీఎస్ ఆర్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో బిక్షపతి మాట్లాడుతూ సమైక్యవాది అయిన ఎమ్మెల్యే తన కాంట్రాక్టు పనుల కోసం పరకాల వచ్చి పరకాలను అభివృద్ధికి దూరం చేశాడని అన్నారు. పరకాలలో ఒక ఇల్లు కట్టించని ఎమ్మెల్యే ఏ ముఖం పెట్టుకొని పరకాలకు వస్తున్నాడని ప్రశ్నించారు. పరకాల ఎమ్మెల్యే చల్లా మాత్రం హనుమకొండ, హైదరాబాద్, బెంగుళూరు, ఇతర దేశాల్లో ఇల్లు కట్టుకొని ఉన్నాడని, పరకాల నిరు పేదలకు ఒక ఇల్లు కట్టించేందుకు పూనుకోలేదని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీ వద్దు బిజెపి ముద్దు అటున్నారని అన్నారు. రాభోయే ఎన్నికలలో నరేంద్రమోడీ సంక్షేమ పథకాల కోసం డబుల్



ఇంజన్ సర్కారు వస్తుందని అన్నారు. పరకాలలో బిజెపి పార్టీ గెలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా బిజెపి పార్టీ కాపాడుకుంటుందని, బిజెపి పార్టీని అభిమానించే పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులు డా. విజయచందర్‌రెడ్డి డాక్టర్‌సిరంగి సంతోష్‌కుమార్, బిజెపి నాయకులు డాక్టర్ కాళీప్రసాద్‌రావులు మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డి తన తాబేదారులకు సంక్షేమ పథకాలు ఇస్తు నిజమైన పేదవారిని పట్టించుకోవడం లేదని ఈ ఎన్నికలలో మన సత్తా ఎంటో చూపెట్టి బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ప్రజలందరు బిజెపి పార్టీని, నరేంద్ర మోడి సంక్షేమ పథకాలను గుర్తు పెట్టుకుని వచ్చే నెల 30న బిజెపి పార్టీని గెలిపించేందుకు ఒక సైనికుల మాదిరిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూర్ మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పిజయంత్‌లాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, ఆత్మకూరు అధ్యక్షుడు ఇరుపట్ల సదానందం, దామర అధ్యక్షులు జంగిలి నాగరాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బండారి కళ్యాణి, జిల్లా అధికార ప్రతినిధి గట్టిగప్పుల రాంబాబు, బాసాని సోమరాజు, పరకాల కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, పాలకుర్తి తిరుపతి, మార్త రాజభద్రయ్య, సిరంగి సతీష్, ఆకుల రాజేందర్, గోదాసి చిన్న, నడి కూడా ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్, దూబాసి వెంకటస్వామి, దండు నరేష్, సంగపురుషోత్తం, నాగెల్లి రంజితుదారుణ నారాయణదాసు, బలభద్ర రాజు, మంద రామేశ్వర్, బండారి కృష్ణ పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలించాలి



**నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలు అందరు కలిసి కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ పూజార్ల స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు కారంపూడి కృష్ణమాచార్యులు, వాస్తు బ్రహ్మ బెజ్జంకి బ్రహ్మాచారి, కాజీలు నవమన్, అబ్దుల్లా, అజి జుద్దీన్‌లు అన్నారు. గురువారం నర్సంపేటలోని విజడమ్ స్కూల్ నందు ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ గర్ల్స్ అడ్వకసీ యాక్షన్ నందు ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ గర్ల్స్ అడ్వకసీ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా సంస్థ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన వరంగల్, హన్మకొండ జిల్లాల మత పెద్దలతో బాల్య వివాహాల నిర్మూలన కొరకు జిల్లా స్థాయి కన్సల్టేషన్ కార్యక్రమాన్ని వరంగల్ హన్మకొండ జిల్లాలకు చెందిన ముస్లిం, హిందు మత పెద్దలు, నాయకులతో జిల్లా స్థాయి కన్సల్టేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నం చేస్తే మేము పూర్తిగా కౌన్సిలింగ్ చేసి దాన్ని నిరోధిస్తున్నామని అయితే ఇంకా కొన్ని బాల్య వివాహాలు జరుగుతున్నాయని దీనికి అధికారిక లెక్కలు కూడా ఉన్నాయని కావున ఈ బాల్య వివాహాల నిర్మూలన కొరకు సమాజంలోని అన్ని వర్గాలకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమో మత పెద్దలుగా దీన్ని ఒక బాధ్యతగా తీసుకొని ప్రచారం చేయడం కూడా అంతే ముఖ్యమని సూచించారు. అంతేగాక బాల్యవివాహాల నిర్మూలన కొరకు రానున్న రోజుల్లో దేవాలయాలు, మసీదులు పాఠశాలల్లో, కార్యక్రమాల్లో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడానికి మత పెద్దలు నిర్ణయం తీసుకున్నారు.

# పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి

**నల్లబెల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ స్థానిక ఎంపిడివో కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్‌కు గురువారం వివిధ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేషన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా పంచాయతీ సిబ్బందిని మల్టీపర్పస్



వర్కర్లుగా గుర్తించిందని వారు గుర్తు చేశారు. నిత్యం పారిశుద్ధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజా ఆరోగ్యమే పరమావధిగా సేవలందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు గత నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో వారు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన సద్దుల బతుకమ్మ దసరా పండుగకు సైతం మల్టీపర్పస్ వర్కర్ల కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వారు మాపోయారు. ఇప్పటికైనా సంబంధిత రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టిపెట్టి వెంటనే మల్టీపర్పస్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేసి ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలను అందజేయాలని వారు కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**నెక్కొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో కాంగ్రెస్ ఐ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యకర్తలకు నాయకులంతా అందుబాటులో ఉండి కార్యకర్తలకు దేశానికి దేశం చేయడానికి నెక్కొండ ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో పార్టీ పిలుపునిచ్చిన నెక్కొండ మండల కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో కార్యక్రమాలకై హాజరై విజయవంతం చేశారన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో కార్యకర్తలంతా ఐక్యమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలందరినీ కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, కొత్తపల్లి రత్నం, యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టే అవినీతి అభ్యర్థులను ఓడించాలి



**నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

సామాజిక న్యాయం జరగాలంటే అవినీతి అవకాశవాద అగ్రవర్ణ అగ్రకుల అభ్యర్థులను ఓడించి నీతిగా నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే ఎంసిపిఐ(యు) అభ్యర్థిగా తనను గెలిపించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ కోరారు. నర్సంపేట ఒకటో వార్డు గాంధీనగర్‌లో పేదల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ బిజెపి ఫాసిస్టు, నియంతృత్వ విధానాలను అవలంభిస్తూనే తన ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో మనువాద బావాజాలాన్ని ప్రజలు చెప్పించి పరిపాలిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ఎస్ ప్రభుత్వం బిజెపి అనుకూల విధానాన్ని బల పరుస్తుందని గతంలో కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆర్థిక విధానాలను ప్రస్తుతం బిజెపి బిఆర్ఎస్‌లు అమలు చేస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి మహ్మద్‌రాజాసాహెబ్, బిఎల్ ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ వంగాల రాగసుధ, స్థానిక నాయకులు జన్ను జమున, నకినబోయిన మహేష్, ఆరిఫ్, రాజు, మల్లేష్, అఖిల్, శివ పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

**దుగ్గొండి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం యూత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఉపసర్పంచ్ కత్తి యాకాంబ్రం, తెప్ప శంకర్, బీరం ప్రభాకర్‌రెడ్డి, రాజు, తోటకూరి శ్రీనివాస్, తోటకూరి నాగరాజు, రమేష్, సందీప్, భాస్కర్, కిరణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రజల పక్షాన ఉండే ప్రభుత్వం కాంగ్రెస్

### - మాజీ ఎమ్మెల్యే దొంతి



**నల్లబెల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

ఇటు రాష్ట్రంలో అటు దేశంలో పేద ప్రజల పక్షాన ఉండేది ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వామేనని నర్సంపేట ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు 33 మంది మాజీ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన దొంతి మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా పేద ప్రజల పక్షాన ఉంటుందని ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వం సైతం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన కోరుతున్నారు. యువతకు ఉపాధి కల్పన జరగాలన్న రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని బావించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు యువత కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మాలోతు చరణ్‌సింగ్, జెట్టి రామ్మూర్తి, ఎన్ఎస్‌యూఐ డివిజన్ అధ్యక్షులు బేతి భరత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, మజీ ఎంపిటిసి జిల్లా మునేందర్, స్థానిక నాయకులు రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా గుంటి వీరప్రకాష్

**నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా గుంటి వీరప్రకాష్ నియామకమయ్యారు. నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధిగా గుంటి వీరప్రకాష్ నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వీరప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన దొంతి మాధవరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పిఫ్లోర్‌లీడర్

**నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

పట్టణంలోని పదో వార్డులో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నతో పాటు వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్‌లు పాల్గొని ప్రత్యేక పూజల కార్యక్రమాలు నిర్వహించి మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తు భక్తులు, మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు న్విహించారు. వేదపండితులు నిశాంత్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# ములుగు వార్త

# తొమ్మిదేళ్ల పాలనలో 50 ఏళ్ల అభివృద్ధి చేసిన కేసిఆర్

**కేసిఆర్ పథకాలను కాపీ కొట్టిన కాంగ్రెస్ పార్టీ**
**కేసిఆర్‌ను విమర్శించే హక్కు రాహుల్ గాంధీకి లేదు**
**కళ్ల ముందు కనిపిస్తున్న ములుగు జిల్లా అభివృద్ధి**
**ములుగు జిల్లా, ఏటూరునాగారం డివిజన్, ఫైర్ స్టేషన్**
**మల్లంపల్లి మండలం ఏర్పాటు, మెడికల్ కాలేజీ**
**మంజూరుములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నగజ్యోతి**
**వెంకటాపూర్ మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మరావు**



ములుగు / వెంకటాపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
తొమ్మిదేళ్ల పాలనలో కేసిఆర్ ప్రభుత ్వం 50 ఏళ్ల అభివృద్ధి చేసింది. యాభై ఏళ్ల పాలనలో కాంగ్రెస్ పార్ట్ చేసిన అభివృద్ధి ఏదని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ ఇంచార్జీలు, 100 ఓటర్ల ఇంచార్జీలు, ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ నా తల్లిదండ్రు ప్రజా సేవలో ప్రాణాలు కోల్పోయారని, ప్రాణమున్నంత వరకు తాను ప్రజలకు సేవచేస్తానని తెలిపారు. ములుగు ప్రాంతంలో పురుడు పోసుకున్న కళ్యాణలక్ష్మీ తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది పేదలకు అండగా నిలిందని అన్నారు. కేసిఆర్ ంగా పొందించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ల కారణంగా బాల్య వివాహాలు జరుగడం లేదని ఆమె తెలిపారు. మహిళలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు చేయించి కేసిఆర్ కిట్‌లు అందించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పాలకులు ప్రజారోగ్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీనితో ప్రజలు అనేక ఇబ్బందులు పడి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కేసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఊరూర పల్లె దవఖానాలు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలతో కూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా హెడ్ క్వార్టర్‌లో సూపర్ స్పెషాలటీ ఆసుపత్రులు ఏర్పాటు చేశారని తెలిపారు. విభజన చట్టంలో భాగంగా జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఇంత వరకు దాని ఊసే లేదని, ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. ఒండు టర్మ్‌లు వెంకటాపూర్ మండలంలో బిఆర్ఎస్ కు మెజార్టీ ఓట్లు వచ్చాయని, ఈసారి కూడా కార్యకర్తలు అదేవిధంగా నాగజ్యోతి గెలుపుకు పాటుపడాలని కోరారు. పోడు రైతులు సాగుచేసుకుంటున్న భూములకు కేసిఆర్ ప్రభుత్వం పట్టాలిచ్చారని, కాంగ్రెస్ వారు మేము ఇస్తామని అంటున్నారని, వారు ఇవ్వడానికి ఏముందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పోడు గిరిజనులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రైతులకు సాగునీరందించేందుకు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును విమర్శించి అవమానించారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు అజ్మీర ధరంసింగ్, గై అశోక్, బుర్ర సమ్మయ్య, మల్క రమేష్, తండ రమేష్, శ్రీనివాస్ రెడ్డి, కూరేళ్ల రామాచారి, పోశాల వీరమల్లు, హర్జీ నాయక్, పుత్లి బాయి, ఏర్ల వెంకన్న, ఆశాడపు దేవేందర్, మాద్గుల రమేష్, చంటి భద్రయ్య, సాద యాదగిరి, రామిళ్ల రాజేందర్, ఎర్రబెల్లి గోపాల్ రావు, నరిగె రాజ్ కుమార్, పి. నర్సింగరావు, కుత్‌బొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగజ్యోతి గెలువాలని రామప్పలో పూజలు

**నిర్వహించిన ఇంచార్జీ సాంబారి సమ్మారావు**



వెంకటాపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలువాలని వెంకటాపూర్ మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు గురు వారం రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామప్ప ఆలయ పూజారి హరీష్ శర్మ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆశీర్వాదంతో నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డోలి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై వైద్య శిభిరం

**సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**
**ఆర్డీటి వైద్యులు రమేష్**



వెంకటాపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
ఆర్‌డిటి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య శిభిరం నిర్వహించారు. మండలంలోని గంపోని పల్లె, వెంకటాపూర్, వెంగళాపూర్ గ్రామాలో్ల వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డా. రమేష్ ప్రజలకు మలేరియా, వైరల్ ఫీవర్స్, డెంగ్యూ ఫీవర్స్ గురించి అవగాహన నిర్వహించారు. మొత్తం 176 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఓ స్వరూప, సిఎ రామక్రిష్ణ, సిఎ రాంబాబు, హెచ్‌ఓ తిరుమల, ఆర్డీటి సిబ్బంది పాల్గొన్నారు.

## మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఫ్రీజర్ వితరణ

గోవిందరావుపేట ప్రభాతవార్త:
మండలంలోని పసర గ్రామానికి చెందిన ఎలమకొండ మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్య కారణాల వల్ల పరమదించినారు. వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 90వేలు విలువ చేసే పసర గ్రామ పంచాయితీకి ఫ్రీజర్ వితరణ చేసి వారి ఆవుదార్యాన్ని చాటుకున్నారు. గ్రామానికి చేసిన ఆవుదార్యాన్ని చాటుకున్నారు. గ్రామానికి చేసిన ఈ మంచి పనిని గ్రామస్తులు మరియు గ్రామ సర్పంచ్ ముద్దబోయిన రాము పలువురు అభినందనలు వెల్లువిరిచారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులైన ఎలమకొండ రవీందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, కుటుంబ సభ్యులు, పస్రా కార్యదర్శి శరత్ బాబు, కుమార్, సీతయ్య, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతిని గెలిపించుకోవాలి

**కేసిఆర్‌తోనే ములుగు అభివృద్ధి**
**ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్**



ములుగు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ అన్నారు. ములుగు పట్టణంలో ఆయన గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ తోనే జిల్లా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా ప్రకటించిన తరువాత జిల్లా అనూహ్యంగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఉద్యమ కుటుంబం, నిరుపేద కుటుంబం నుండి వచ్చిన బడే నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలా్ల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, సీనియర్ నాయకులు కాకి పురుషోత్తం, బైకాని సాగర్, ఏర్ల వెంకన్న, నాయకులు శరత్, కోయిల లక్ష్మీ, రాదా, దూడబోయిన శ్రీను, నాజర్ ఖాన్, యూనిస్, కోగిల మహేష్, యశ్వంత్, గరిగె రఘు, నగేష్, లింగమూర్తి, పోగుల మహేందర్, రమేష్, అరుణ్, నవీన్, కొత్తకొండ రవి, మాదం సాగర్, రమేష్, దేవర రాజు, మేర్గు సంతోష్, గోలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగజ్యోతి గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

కార్యకర్తలకు దిశానిర్ధేశం చేసిన. మెట్టు శ్రీనివాస్



మంగపేట అక్టోబర్19, ప్రభాతవార్త
ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఈఎన్నికలను ప్రతీ ఒక్క రూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలని మెట్టు శ్రీనివాస్ అన్నారు. గురువారం మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తిమ్మంపేట క్రాస్ వద్ద క్లస్టర్‌ల పరిధిల్లో 100ఓట్ల ఇంచార్జి సమావేశాన్ని నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్డు భవనాల కార్పోరేషన్ చైర్మెన్, మూడు మండలాల ఇంచార్జి మెట్టు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలని ఆమెను భారీ మెజారిటీతో నాగ జ్యోతిని గెలిపించాలన్నారు. ప్రతీ కార్యకర్త గడప గడపకూ వెళ్ళి పార్టీ మెనిఫెస్టో వివరించాలన్నారు. 100ఓట్ల ఇంచార్జిలతో వాళ్ళు ఏవిధంగా పని చేయాలో దిశానిర్ధేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజూయాదవ్, మల్లూరు దేవస్థానం చైర్మెన్ నూతలకంటి ముకుంథం, పీఏసిఎస్ చైర్మెన్ కాడబోయిన నరేందర్, పీఏసిఎస్ డైరెక్టర్ సింగనబోయినర నర్సయ్య, శిద్దంశెట్టి వైకుంఠం, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అఫ్జల్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మోదుగు బాబు, కోరం నర్సింహారావు, కోరం సంతోష్, చిట్టిమల్ల సమ్మయ్య, మోహన్‌రావు, మార్పుల వెంకట్‌రెడ్డి, చిలకమర్రి లక్ష్మయ్య, ధాబా ప్రసాద్, యాకూబ్ బుట్టో, కుదురుపాక చిట్టిబాబు, సబ్బ సమ్మయ్య, నర్రా కిశోర్, మూగల రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు

పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి

మంగపేట అక్టోబర్19, ప్రభాతవార్త
మంగపేట మండలంలోని భోరునర్సాపురం గ్రామానికి చెందిన మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నేలపట్ల రాంచంద్రారెడ్డి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆయన్ని పార్టీ కండువా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి చందూలాల్ ఉన్న సమయంలో మంగపేట మండలంలో కీలకంగా వ్యవహరించిన రామచంద్రారెడ్డి పార్టీలో ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరారని సీతక్క అన్నారు.



# బీఆర్ఎస్‌లోకి చేరికల పరంపర

పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. హన్మకొండలోని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో గురువారం గీసుగొండ మండలం నందనాయక్ తండా గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయానికి యువత కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ విధానం మూడు గంటల కరెంటు.. బిఆర్ఎస్ విధానం మూడు పంటలకు కరెంటు అని చెప్పారు. అధికారంలోకి రాకముందే



రైతు వ్యతిరేక విధానాలు ప్రవేశపెడు తామంటున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. రైతు వ్యతిరేక పార్టీలు కాంరగెస్, బిజెపికి బుద్ధి చెప్పాలని, రైతు భాందువుడైనా కేసీఆర్‌ని మూడోసారి అధికారంలోకి తీసుకొచ్చు కోవాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి యువకుడికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మరి ఏ ఇతర రాష్ట్రాలలో అమలు కావడం లేదన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోరు కుంటు న్నారని అన్నారు. ప్రతి యువకుడు పార్టీ కోసం సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూలూరి లెనిన్ గౌడ్, భూక్యా రాజు, వీరన్న, రవీందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం మెచ్చే అద్భుతమైన మేనిఫెస్టో మన బిఆర్ఎస్‌ది

**- బిఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది**

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

దేశం మెచ్చే అద్భుతమైన మేనిఫెస్టో మన బిఆర్ఎస్ ప్రభుత్వందని నర్సంపేట బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ క్లస్టర్ బాధ్యులు ముఖ్య నాయకులతో సిటిజన్స్ క్లబ్ నందు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులకు, నిధులు తీసుకొచ్చాను అభివృద్ధిపై చర్చకు రమ్మేంటే ప్రతిపక్ష నాయకులు పక్క నియోజక వర్గాలకు పారిపోయారు. నియోజక వర్గ అభివృద్ధి 10 సంవత్స రాలు అడ్డుకున్న నాయకులు మళ్లీ నాపై పోటీస్తున్నారు. ఇద్దరు కాంట్రాక్టు నాయకులు ఎన్నికలు రాగానే ఒక్కటై కుట్రలు చేస్తున్నారు. పట్టణ ప్రజలకు విద్య, వైద్య, జిల్లా హాస్పిటలన, మెడికల్ కళాశాల కుల సంఘాల భవనాలు, అధునాతన మార్కెట్, ఆడిటోరియం డయాగ్నోస్టిక్ హబ్, హెలన్త సబ్‌సెంటర్, 12 కిలో మీటర్ల డివైడర్, సెంటర్ లైటింగ్, జంక్షన్ల అభివృద్ధి లాంటి అనేక మౌళిక సదుపాయాలు కల్పిం చాము. పాతనాయకుల, రోత మాటలు, అబద్దపు ప్రచారాలను ప్రజలు ఎన్నటికీ నమ్మరు.



విజన్, విలువలు లేని స్థిరత్వం లేని నాయకులతో అభివృద్ధి జరగదు. ప్రజలే వాళ్లకు బుద్ధిచెబుతారు. నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే మళ్లీ నన్ను ఆశీర్వదించాలన్నారు.

## ప్రధాన పార్టీల అభ్యర్థులు

# ఖరారు కారాయె!

**-ప్రకటించిన అభ్యర్థికి బి ఫామ్ వచ్చేనాయె!**

**-అయోమయంలో అయా పార్టీల కార్యకర్తలు**

(పరకాల-ప్రభాతవార్త)

పరకాల సెగ్మెంట్‌లో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆయా పార్టీల కార్యకర్తలు నాయకులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ముందస్తుగా అధికార పార్టి సిట్టింగ్ ఎమ్మెల్యేకు పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం గమనార్హం. ఇదిలా ఉండగా జాతీయ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ పార్టీలు సైతం పరకాలలో తమ అభ్యర్థులను ప్రకటించకపోవడం చర్చనీయంశంగా మారింది. ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ ఆయా పార్టీలు ఇంకా తూర్పాల పట్టే పరిస్థితిలోనే ఉన్నాయనే అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో అభ్యర్థులు ఖరారైతే ఆయా పార్టీల వ్యూహాత్మక పథకాలు బయటపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటూ ఉనికిని ప్రతిష్టాపించుకోవాలని చూస్తున్నారు. మొత్తానికి సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పాచికలు పారిస్తున్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడించడమే లక్ష్యంగా బిజెపి పార్టీ ఇప్పటికే సభల్లో శపదాలు చేయడం గమనార్హం. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు సైతం పరకాల టికెట్ ఎవరికి ఇచ్చానా ఆ అభ్యర్థిని గెలిపిస్తానని మందస్తు హెచ్చరిక చేయడం ఇక్కడ చెప్పుకోదగిన విషయం. కాగా అభ్యర్థుల ప్రకటనతో పరకాల సెగ్మెంట్ రణరంగం ఉత్సుకతగా మారనుందని పలువురు చర్చించుకుంటున్నారు.




## కార్యకర్త కుటుంబాన్ని

# పరామర్శించిన ఎమ్మెల్యే

పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పరకాల మున్సిపల్ 20వ వార్డుకు చెందిన టీఆర్ఎస్ కార్యకర్త రేండ్ల సమ్మయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెలేన చల్లా ధర్మారెడ్డి గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యకర్త చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నాననే విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు. ఆయన వెంట పరకాల మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అవతారంలో అమ్మ వారు

మంగపేట అక్టోబర్19, ప్రభాతవార్త



మంగపేట మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆలయాలల్లో అమ్మవారి వారిని రోజుకో రూపంలో అలంకరిచడం ఆనవాయితీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా 5వ రోజు గురువారం లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి డబ్బులతో దండలు వేశారు. కమలాపురంలోని వాటర్ ట్యాంకు సమీపంలో బంగారు మైసమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని లక్ష్మీదేవి అవతారంలో అలంకరించారు. డబ్బులతో దండలు వేశారు. చిన్న పిల్లలను లక్ష్మీదేవి అవతారంలో అలంకరించారు. ఆలయ నిర్వాహకులు మిరియం సత్యనారాయణ, మంగతయారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్**

హన్మకొండ ప్రతినిధి, ప్రభాతవార్త



హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్ సమక్షంలో సూరారం గ్రామం నుండి 150మంది వివిధ పార్టీలకు చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులు మాటా్లడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలకు సంబందించిన విషయంపైచేరినట్లు వారు తెలిపారు. మండల అతిథులుగా పార్టీ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్ ఎంపీపీ మేకల స్వప్న సింగల్ విండో చైర మ్రన్ రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కాదరి రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామారావు, సూరారం సర్పంచ్ సాంబమూర్తిగౌడ్, పిట్టల మహేందర్, ఎత్తూరు స్వామి, మండలనాయకులు ఉండగా చేరిన వారిలో తక్కల పల్లి వినయ్‌రావు, పోలాటి వేణు, గోపాల్‌రావు, బచ్చు ప్రశాంత్, బచ్చు అరుణ ్, మేకల కృష్ణ, సాయి భాష, బోయిన ప్రశాంత్, రమేష్, రమేష్, గణేష్, ప్రశాంత్, మధు, వికాష్, విష్ణు, కిరణ ్, నవీన్, వెంకటేష్, రాకేష్, జీవన్, పవన్, వంశీ, అనిల్, మహేష్, సాయికిరణ్, ప్రవీణ ్, ఆనంద్, శ్రీనివాస్, రాంగోపాల్‌రావు, మన్విత్రిరావు, దిలీప్, అఖిల్, ప్రకాష్, శ్యాంకుమార్, సిద్దు, తిరుమలేష్, శ్రావణ ్‌రావు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ

# అందుబాటులో ఉంటా

**-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**

మహబూబాబాద్, అక్టోబర్19, ప్రభాతవార్త



మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవకునిగా 24గంటలు అందుబాటులో ఉంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అందరు కలసిమెలసి పార్టీ విజయం కోసం పనిచేయాలన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. అనంతరం బిఆర్ఎస్‌లో చేరిన టూవీలర్ మెకానిక్ యూనియన్ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ విజయం కోసం కృషిచేయాలన్నారు. వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి. ఫరీద్, మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గద్దె రవి, గోగుల రాజు, చిట్యాల జనార్ధన్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నడికూడ, ప్రభాతవార్త:



నడికూడ మండలం కంఠాత్మ కూర్ గ్రామంలో ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన సూదాటి రామా రావు, తడక బాబు రావు కుటుంబ సభ్యులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర్యంగా గెలిచి బీఆర్ఎస్‌కు అరువు వెళ్లి..!

## అవమానాలతో మనోవేదన ఎంపిపి స్వర్ణలత బీఆర్ఎస్‌కు బాయ్..కాంగ్రెస్‌కు జై?

పరకాల,ప్రభాతవార్త:

పరకాల ఎంపిపి తక్కలపల్లి స్వర్ణలత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయనున్నట్లు తెలిసింది. పలు అవమానాలు,వేదింపులతో మానసికంగా కృంగిపోతూ ఆమె బీఆర్ఎస్ నుండి కాంగ్రేస్‌లో చేరనున్నట్లు సమాచారం.ప్రాదేశిక ఎన్నికల సమయంలో ఏ పార్టీ నుంచి టికెట్ ఆశించకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వెల్లంపల్లి ఎంపిటిసిగా గెలుపొందారు.కాగా పరకాల ఎంపిపి పదవి దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ అభ్యర్థికి కెటాయించారు.మెజారిటి స్థానాలు గెలుచుకున్నప్పటికీ ఆ పార్టీలో దళిత మహిళ అభ్యర్థి లేకపోవడం గమనార్హం. దాంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన స్వర్ణలతను ఎంపిపిగా నియమిస్తామని బీఆర్ఎస్ పార్టీ నేత హామీ ఇవ్వడంతో ఆమె బీఆర్ఎస్‌లో చేరింది. అప్పటి నుంచి పదవి అలంకార ప్రాయం గానే మారి పోయిందని ఎంపిపి స్వర్ణలత మానసిక వేదనకు లోనవుతూ వస్తున్నారని అనుయాయులు తెలిపారు. సభలు, శంకుస్థాపన,



ప్రారంభోత్సవ కార్య క్రమాల్లో గాని ప్రాధాన్యత లేదని ఒకసారి ఎంపిపి స్వర్ణలత కన్నీటి పర్యం తమైన ఉదంతం ఉండడం గమనార్హం. కనీసం ప్రొటోకాల్ ప్రకారమైన గౌరవించలేదనే ఆరోపణలు పార్టీ మీద ఉన్నాయి.ఆ క్రమంలో మారుతున్న రాజకీయ పరిణామాలు, రానున్న ఎన్ని కల నేపద్యంలో ఎంపిపి స్వర్ణలత బీఆర్ఎస్‌ను వీడనున్నారని విశ్వసనీయ సమాచారం.ఈ క్రమంలో స్వర్ణలత కాంగ్రేస్ పార్టీలో చేరబోతునట్లుగా పరకాల మండలంలో చర్చనీయాశంగా మారింది.




# మేదరి సంఘం ఆద్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19, ప్రభాతవార్త



బతుకమ్మ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంతోషిమాత ఆలయ ప్రాంగణంలో మేదరి మహిళా సంఘం ఆద్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బూరం పద్మ, వెంకటమ్మ ఆద్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది వృద్వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మేదరి సంఘం ఆద్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవటం అందులోనూ జిల్లా పట్టణ మహిళా విభాగం చొరవ తీసుకొని కార్యక్రమాన్ని వారి భుజస్కందాలపై వేసుకొని విజయవంతం చేయటం గొప్ప పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, కోశాధికారి పర్ల రమేష్, మండల అధ్యక్షులు గైని చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మనున సంపత్, మహిళా నాయకురాల్లు మనున విజయ, వలిపిరెడ్డి అరుణ, పెద్ది సుమలత, పిల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

## మరణించిన ఉద్యమకారుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద జరగనున్న బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం పరిశీ లించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఉత్సవాల కోసం పడ్డ శ్రమ అనిర్వచనీయమైందన్నారు. గతంలో ఓక్ సిటీలో వేడుకలు జరిగేవన్నారు. అక్కడ వేడుకలు జరపాలంటే అక్కడి వారి అనుమతులు తీసుకోవాల్సి వచ్చేదని, 2021లో తానే ఉత్స వాలు జరపం అని స్వయంగా అక్కడి వాళ్లకు ఉత్తరం రాసి ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంచూపి పండుగను స్వేచ్ఛగా ఆడపడుచులు అందరూ సంతోషంగా జరుపు కోవాలని, తన వ్యక్తిగతంగా 40 లక్షలువెచ్చించి 15రోజుల్లో మొరం తోలించి ఈ ప్రాంతమంతా నింపి బతుకమ్మ, దసరా పండుగ జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ ప్రాంతం అక్కా, చెల్లెళ్లకు, ప్రజలకు పెద్ద ఆస్తి అని 27 కోట్లతో చిన్నవడ్డేపల్లి బండ్ అభివృద్ధి జరుగుతుందని , బండ్ సుందరీకరించి పిల్లల ఆటస్థలంగా ఉపయోగపడుతుందన్నారు. 36 ఏండ్ల నుంచి దసరా ఉత్సవ కమిటీ పోరాటం ఎ నలేనిద న్నారు. వారి వెంట ఉండి సహకారం అందించనున్నారు. నియోజకవర్గ ప్రజలకు ముందుస్తుగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.





ఉద్యమకారుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వరంగల్ అబ్బనికుంట ప్రాంతానికి చెందిన ఉద్యమకారుడు ఉద్యమ కాలం నుంచి కేసిఆర్ వీరాభిమాని ఇప్పకాయల రాజుకుమార్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. గురువారం ఎమ్మెల్యే నరేందర్ వారి నివాసానికి వెళ్లి రాజు కుమార్ చిత్రపటానికి పూలమాలేసి నివాళ్లర్పించారు. వారికుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, చింతాకుల అనిల్, మాజీ కార్పొరేటర్లు బయ్యస్వామి, కందారావు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భద్రకాళి దసరా ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో రావణ వధకు ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



వరంగల్ మహానగరం 22వ డివిజన్ కొత్తవాడలోని తోట మైదానంలో భద్రకాళి దసరా ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో రావణ వధ ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టూ నాలుగు డివిజన్ల ప్రజలు దసరా ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవడానికి ఆహ్లాదకరమైన తోట మైదానంలో బతుకమ్మ,దసరా, రావణ వధ ఏర్పాట్లు కనువిందు కలిగేలా లైటింగ్ సాంస్కృతిక, డిజె ఆట పాటలతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులచే ప్రత్యేక వాలంటీర్లు, అలాగే పోలీసు శాఖ వారిచే భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ ఇన్‌ఛార్జి ఎం.గీత విజయ భాస్కర్‌రెడ్డి, భద్రకాళి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిరబోయిన రాజు, మట్టెవాడ ఇన్స్‌పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయండి

## బల్దియాకమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాట్లపై సమావేశం అనుమతి కోసం సిఇఓకు, ఇరు జిల్లాల కలెక్టర్ల ద్వారా లేఖ రాశారన్న కమిషనర్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం హన్మకొండలోని కమిషనర్ క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బతుకమ్మ పండుగ నిర్వహణ నేపథ్యంలో బల్దియా తరుపు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో కమిషనర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి తీసుకోవడం జరుగుతుందని ఈసారి అసెంబ్లీ ఎన్నికల వలన ఎన్నికల నియామళి అమలులో ఉన్నందున పండుగల ఏర్పాట్ల కోసం అనుమతి నిమిత్తం హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ల ద్వారా రెండు పర్యాయాలు 10 రోజుల క్రింద లేఖలు రాసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని, కాని ప్రజల సౌకర్యార్థం బల్దియా ఆధ్వర్యంలో



సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహణకు కనీస వసతులైన పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం, లైటింగ్, చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు సిసి కెమెరాల ఏర్పాట్లు చూడాలని భావించి బల్దియా వ్యాప్తంగా ప్రధాన ప్రదేశాలైన రంగ సముద్రం చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు, బెస్తం చెరువు, కాశిబుగ్గ (పద్మనగర్), ఉర్సు దర్వాజ, శాంతి నగర్, శివనగర్, బతుకమ్మ కుంట, బంధం చెరువు, పద్మాక్షి గుండం తదితర 14 చెరువుల్లో వసతులు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఇలు రవికుమార్, రవికిరణ్, ఎఇ హబీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

పరకాల అక్టోబర్ 19, ప్రభాతవార్తప్ర

శరన్నవరాత్రి ఉత్సవాలు పరకాల పట్టణంలోని భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో ఉదయం,సాయంత్రం పూట ప్రత్యేక పూజలతో నిర్వహిస్తున్నారు.గురువారం ఉదయం చండీ హోమం,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు కోమాల్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ,సుగంధపరిమళ ద్రవ్యములతో అభిషేకం,మంటపారాధన, నవావరణపూజా, శ్రీచక్రార్చన గురువారం స్కందమాతా క్రమములో శ్రీలలితా త్రిపుర సుంద రీదేవిగా అలంకరించి విశేషోత్సవము, నిత్యోపాసన, చండీ యాగము నిర్వ హించారు. చండీయాగం విశ్రాంత ఓఎస్డీ పుప్పాళ రవీందర్ రావు రూపారాణి దంపతులు చేపట్టారు.శుక్రవారము సాయంత్రం 5 గంటలకు నుండి శ్రీసరస్వతీ పూజా సామూహిక అక్షరా భ్యాసం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్య క్రమం లో అర్చకులు కోమా ళ్ళపల్లి నాగ భూషణ శర్మ, భక్తులు పాల్గొ న్నారు.



జనగామ వార్త



# స్థానికుడిని గెలిపించుకుందాం..! స్థానికేతరుడిని తరిమికొడదాం..!!

*జనగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని గాయత్రి గార్డెన్స్‌లో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని పోవాలని తెలిపారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలను ఆంధ్రుడు అని సంబోధించిన కేసీఆర్ ఇప్పుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి కూడా మనకు ఆంధ్రుడు కిందనే లెక్క అని తెలిపారు. స్థానికున్ని గెలిపించి స్థానికేతరుడిని మన ప్రాంతంనుంచి తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఆకాంక్షతో అయితే నీళ్లకోసం నిధులకోసం ఉద్యోగాల కోసం పోరాటం చేశామో ఇప్పుడు అదే కేసీఆర్ మన జనగామ ప్రాంతానికి సంబంధించిన నీళ్లను పక్కజిల్లాలకు దోచుకపోతుండన్నారు. అప్పుడు ఆంధ్రవాళ్లు దోచుకున్నారు. ఇప్పుడు మన నీళ్లను పక్కజిల్లా వాళ్లు దోచుకపోతున్నారని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేయాలని దానికోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె పనిచేయాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందని కేసీఆర్ గారడి మాటలు ప్రజలు ఎవరూ నమ్మేస్థితిలో లేరని తెలిపారు. 45రోజులు మనకు చాలా కీలకం అని కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతీ కార్యకర్త సైనికుడి వలే పనిచేయాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గ అబ్జర్వర్ శారద, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, వడ్లకొండ పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మండల సీనియర్ నాయకులు బడికె కృష్ణస్వామి, కట్టకృష్ణ, కాముని శ్రీనివాస్, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, ఈర్ల లక్ష్మణ్, కాముని జయ, ఎండి.యాసిన్, రాజిరెడ్డి, కురాకుల నాగరాజు, గుజ్జుల మధు, సర్వర్, సుదగానికృష్ణ, మండల అద్యక్షులు ఆనంద్, కాముని శ్రీనివాస్, యాసారపు పరుశరాములు, బాల్నె నరేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

*జనగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకుజనగామ జిల్లా నుంచి 30మంది క్రీడాకారులు ఎంపికైనట్లు జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది వెంకటనారాయణ, గంగిశెట్టి మనోజ్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలోని మినీస్టేడియంలో 14, 16,18, 20సంవత్సరాల బాలబాలికలకు 100, 200, 400, 800, 1500, 3000, 5000 మీటర్ల పరుగుపందెంలో, షాట్‌పుట్, డిస్కస్, హేమర్‌త్రో, జావలిన్‌త్రో, లాంగ్‌జంప్ పోటీలలో ఎంపికకు జరిగినట్లు తెలియచేశారు. ఈ పోటీలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25, 26తేదీలలో సూర్యాపేటలోజరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలోజరిగే పోటీలలో ఎక్కువ మొత్తంలో పథకాలు తీసుకరావాలని అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి ఆవుల అశోక్, నిర్వహణ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు రంజిత్, రాజు, సురేష్ పాల్గొన్నారు.

## కడియంను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

*రఘునాథపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



ఎస్సీ,ఎస్టీ ఉపకులాలు అంతా కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నియోజవకవర్గ ఎస్సీసెల్ కన్వీనర్ కనకం రమేష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మంద రమేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గంతోపాటు ఎస్సీ ఉపకులాలు సైతం నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి వెంటే ఉండి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్యే రాజయ్యసైతం కడియం శ్రీహరి గెలుపులో భాగస్వాములు అవుతారన్నారు. సమావేశంలో గడ్డమీది వెంకటస్వామి, ఆర్.సైదులు, తాటికాయల బాబు, చింత జోసెఫ్, ముక్క పరశురాములు, అల్లిబిల్లి నర్సయ్య, గంధమల్ల నర్సింగ్, సాయిలు పాల్గొన్నారు.

## బోడ సతీష్ మృతి బీజేపీకి తీరని లోటు

*బచ్చన్నపేట, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



మండలంలోని పోచన్నపేట గ్రామానికిచెందిన బీజేపీ గ్రామ బూత్ కమిటీ కన్వీనర్ బోడ సతీష్ ఆకస్మిక మృతి తీవ్రంగా కలచివేసిందని బీజేపీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డితో కలిసి నివాళులర్పించారు. క్షేత్రస్థాయిలో బీజేపీ పార్టీ అభివృద్ధికోసం అహర్నిశలు పనిచేసి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అన్నారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. పార్టీనుంచి ప్రభుత్వంనుంచి భవిష్యత్‌లో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. జుకంటి గణేష్, గదరాజు పాల్గొన్నారు.

## ముదిరాజులు సంఘటితం కావాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



ముదిరాజులు సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల కమిటీ అధ్యక్షులు నీల ఆగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముదిరాజ్ సమస్యలపై మాట్లాడారు. అంతకుముందుగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీల ఆగయ్య, ఉపాధ్యక్షులుగా మొగిలి భిక్షపతి, పండుగ చందరన, ముప్పిడిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గూడెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా మడికంటి మధు, కార్యదర్శులుగా శాగరాజు, చెన్నబోయిన వెంకటరాజు, ప్రచార కార్యదర్శిగా కురాకుల మధు, కోశాధికారిగా చిన్నబోయిన రాంప్రసాద్, ఎలబోయిన వెంకటేశ్, డైరెక్టర్లుగా నీల యాదగిరి, మారబోయిన రవి, కొమురయ్య, దాసరి కృష్ణమూర్తి, తిరుమల్‌లను కమిటీలో సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లాయూత్ అధ్యక్షులు ముప్పిడి మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు దుస్స పరుశరాములు, జిల్లా అధ్యక్షులు నీలగట్టయ్య, చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా డైరెక్టర్ బోళ్ల శంకర్, పిట్టలరాజు, స్వామి, కుమారస్వామి, ఉప్పలయ్య, ఆగయ్య, గోపాల్, తరాల చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్, కొండాపూర్‌లో బూత్ కమిటీల నియామకం

*చిల్పూర్, అక్టోబరు 19 ప్రభాతవార్త :*

బీఆర్ఎస్‌పార్టీ అధినేత, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు గురువారం చిల్పూర్ మండలం క్లస్టర్ 1లోని మల్కాపూర్, కొండాపూర్ గ్రామాలలో క్లస్టర్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో బూత్ కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఇన్‌చార్జిలు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, కొంగరి రవి, ఎంపీటీసీ సుధాకర్, బబ్బుల వంశీ, మారబోయిన ఎల్లయ్య, లోడెం రవీందర్, గంగుల సంపత్‌రెడ్డి, ఏదునూరి రవీందర్, వెన్నం రవీందర్‌రెడ్డి, కొయ్యడ రామదాసుగౌడ్, గొంగిడి కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈనెల 27న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ వస్తున్నందున మల్కాపూర్, కొండాపూర్ నుంచి అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొండ కనకయ్య, గ్రామశాఖ అధ్యక్షులు వెన్నం మాధవరెడ్డి, గాలిప్రవీణ్, రాజా భూపతి, పెనుకుల రాజు, ప్రకాష్, సంపత్, వెంకటేష్, మల్లేశ్, రవి, లింగం, తిరుపతి, రాజబాబు, కృష్ణమూర్తి, దేవేందర్ పాల్గొన్నారు.



## పల్లె పల్లెనా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రచారం

*తరిగొప్పుల, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



జనగామ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ టికెట్ పొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెండవరోజు ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. మండలకేంద్రంలోని సోలిపురం, పోతారం, అక్కరాజుపల్లి, మరియపురం, రామరాజుపల్లి, అబ్దుల్‌నాగారం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ భారత రాష్ట్ర సమితి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి పాలేరుగా పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య, మండల శ్రీరాములు, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, జల్లిసిద్దయ్య, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, బీరెడ్డి జార్జిరెడ్డి, చిలువేరు లింగం, అర్జుల సంపత్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, జొన్నగోని కిష్టయ్య, జూంలాల్, అమిరిశెట్టి వీరేందర్ దామెర ప్రభుదాస్, వెంకటేశ్వర్లు, రాజు, పోచయ్య, శ్రీనివాస్, రాజారం సుధీర్ పాల్గొన్నారు.

## చీటకోడూరు ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో బతుకమ్మ సంబరాలు

*జనగామ టౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని చీటకోడూరు ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో రెడ్డి మహిళలు ఆరవ రోజు అలిగిన బతుకమ్మ సందర్భంగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ తమ ఆనందాన్ని ప్రకటిస్తూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మను పేర్చి దేవాలయ ప్రాంగణంలో కోలాటం ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ మహిళలు సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో గోదాల రమాదేవి, మమత, జ్యోతిరెడ్డి, సునీత, స్వాతి, రాధిక, స్వప్న, శ్రీలత, కవిత, పావని, హైమావతి, లత, లక్ష్మీ, లలిత, మంజుల, నలిని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుమారీ బాల పూజ

-మూలబావి పోచమ్మ

## దేవాలయంలో ప్రత్యేకపూజలు

జనగామ టౌన్, అక్టోబరు 19 (ప్రభాతవార్త) : శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని స్థానిక మూలబావి కాలనీ పోచమ్మ దేవాలయంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా విశేషంగా కుమారీ బాలపూజలు జరిపారు. ఉదయం అమ్మవారం పంచామృత విశేష అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. అనంతరం తొమ్మిదిమంది బాలికలను అలంకరించి అమ్మవారిని ఆవాహనించి వారికి పాదప్రక్షాలన, గంధపుష్ప తాంబూలాదుల సమర్పణ, గాజులు, వాయినదానాలతో కుమారి బాలపూజను వైభవంగా జరిపారు. ఈ ప్రత్యేక కుమారి బాలపూజలో పురోహిత సార్వభౌమ, జ్యోతిష మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని



స్వయంగా కుమారీ పాదప్రక్షాలన జరిపి భక్తులతో మాట్లాడుతూ వైదిక సాంప్రదాయంలో శరన్నవరాత్రోత్సవాలలో బాలికలను సాక్షాత్తు అమ్మవారి స్వరూపంగా భావించి తొమ్మిది మంది బాలికలను నవదుర్గా స్వరూపాలుగా ఆరాధిస్తారని తెలియచేశారు. కుల, వర్ణ, వర్గ, జాతి భేదాలు లేకుండా ప్రతీ స్త్రీ అమ్మవారి స్వరూపమేనని, శక్తి, ప్రకృతి స్వరూపమేనని తెలియచేయడానికి మన ఇంటి ఆడపడచులను గౌరవించడానికి ఇటువంటి పూజలు దోహదపడుతాయని తెలిపారు. ఈసందర్భంగా సనాతన సాంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సాయితేజ భార్గవ, జక్కా నర్సి రెడ్డి, ఉపేందర్, రమేష్, జక్కా జ్యోతిరెడినడ, పక్కీరు ప్రమీల, లక్ష్మీ, ఇందిర, దీప్తి, పిన్నింటి స్వాతి, మేకల కవిత, దేవేంద్ర, తులసి, సంగీత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమనుంచి జంగాకు టికెట్ కేటాయించాలి

జనగామ టౌన్, అక్టోబరు 19 (ప్రభాతవార్త) : వరంగల్ పశ్చిమనుంచి జంగాకు టికెట్ కేటాయించాలని కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాకేంద్రంలోని సాయికృష్ణ నర్సింగ్‌హోం వద్ద జిల్లా కాంగ్రెస్‌నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణనాయక్ మాట్లాడుతూ 2018ఎన్నికల తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జంగారాఘవరెడ్డికి జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా నియమించారన్నారు. జనగామ జిల్లాలో మూడు నియోజకవర్గాలలో బీఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జంగా రాఘవరెడ్డి మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని అలాంటి సమయంలో పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు పనిచేశారని తెలిపారు. ఈసందర్భంగా



వరంగల్ పశ్చిమ నుంచి జంగారాఘవరెడ్డికి టికెట్ కేటాయించాలని డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. కరోన సమయంలో అనేకమంది పేదలకు, కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకుని అండగా ఉన్న నాయకులు జంగా రాఘవరెడ్డి అని తెలిపారు. మంత్రి దయాకర్‌రావు జంగా రాఘవరెడ్డిపై అనేక అభియోగాలు మోపి ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు పెట్టి అనేక కేసులు పెట్టినా వాటిని తట్టుకుని నిలబడి వారికి సరైన పోటీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మొదటిజాబితాలోనే జంగారాఘవరెడ్డికి టికెట్ ఇచ్చేంది ఉండేదని, ఇప్పుడు రెండవ జాబితాలో కచ్చితంగా జంగాకు టికెట్ ఇవ్వాలని జనగామ కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ యర్రమల్లసుధాకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎండి.అన్వర్, ఓబీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకింది మల్లేశ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# కడియం గెలుపుకోసం ప్రతీ కార్యకర్త కృషిచేయాలి

-జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : కడియం గెలుపుకోసం ప్రతీ కార్యకర్త కృషిచేయాలని లింగాలఘణపురం జడ్పీటీసీ, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర యువనాయకులు గుడివంశీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. లింగాల ఘణపురం మండలం కిష్టగూడెం గ్రామానికి అమ్లెట్ గ్రామమైన దేవరకుంటతండాలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జడ్పీటీసీ ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కుందారంనుంచి తండాకు బీటీ రోడ్డు వేసుకున్నామని, మిగిలిన కిష్టగూడెం నుంచి తండా నుంచి నేలపోగుల వరకు రాబోయే రోజుల్లో కడియం శ్రీహరి సహకారంతో చేసుకుందామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యంగా తండాలు మనపాలన అనే నినాదంతో గ్రామ పంచాయతీలుగా చేసుకున్నామని, ప్రతీ స్కీమ్‌లో కూడా కళ్యాణలక్ష్మీ, రైతుబంధు,



రైతుబీమా, మన భూమిల మీద పూర్తి అధికారం మనకే ఇవ్వడంతోపాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సోదరులకు అండగా నిలుస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద మన తండాకు నిధులు తెచ్చే ప్రయత్నంలో భాగంగా మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కడియం శ్రీహరి నాయకత్వంలో జడ్పీటీసీగా నేను ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని, మిగిలిన అన్ని సమస్యలు మన ప్రభుత్వంలో చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, గ్రామ ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కుందారం ఉపసర్పంచ్ ఎండి.ఖలీల్, కిష్టగూడెం గ్రామశాఖ అధ్యక్షులు రామచందర్, కుందారం గ్రామశాఖ అధ్యక్షులు లొక్కుంట్ల ఆగరాజు, మాజీ సర్పంచ్ కృష్ణ, మండల అధికార ప్రతినిధి బోయిని రాజు, అంతగల్ల రామచందర్, బైరు యాకన్న, గోపాలదాసు ఉపేందర్, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, వట్టిపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి వార్త

## పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల, అక్టోబరు 19 (ప్రభాతవార్త) :



మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామంలో కైరిక వీరస్వామి, సీతారాంపురం గ్రామంలో మారోజు వెంకటమ్మ, దేవరుప్పలలో చింత వెంకటయ్యలకు ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, పల్లసుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేశం, ఏల సుందర్, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు

రఘునాథపల్లి, అక్టోబరు 19 (ప్రభాతవార్త) :



తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్‌పార్టీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్ అన్నారు. గురువారం మండలంలోని వెల్ది గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికి ఆరుపథకాలు గ్యారంటీగా అమలు చేయడంతోపాటు వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్‌ప్రభుత్వాన్ని, కడియం శ్రీహరిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్క కార్యకర్త బూత్‌స్థాయినుంచి సైనికుడిలా పనిచేయాలన్నారు. మండల అధ్యక్షులు కోళ్లరవి, పెండ్లి లావణ్య, లింగాల జోగారెడ్డి, పేర్నె ఉపరవి, బత్తిని మల్లేశ్, గోనె సుధాకర్, రాసమల్ల యాదగిరి, కొయ్యడ నర్సయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రంను తనిఖీ చేసిన డీఈఓ

ప్రభాతవార్త, భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగేడు ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రంను జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల సహాయ అధికారి రవీందర్‌రెడ్డి పరీక్షా కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. గురువారం 43 మంది విద్యార్థులకు 35 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సమ్మయ్య

ప్రభాతవార్త, భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19,



భూపాలపల్లి పట్టణంకు చెందిన గుండేటి సమ్మయ్య బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు అందుకున్నారు. డిల్లీ ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియం న్యూడిల్లీలో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాక్రిష్ణ గారి చేతుల మీదుగా గుండేటి సమ్మయ్య అవార్డును అందుకున్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఎల్‌బినగర్‌లో నివశిస్తున్న గుండేటి సమ్మయ్య సింగరేణిలో మైనింగ్ సర్దార్‌గా పనిచేసి 2018లో ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్ధంగా ఎనలేని సేవలు చేస్తూ విధులు నిర్వహించటంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. కరోనా సమయంలో తనకు తోచిన విధంగా సేవ చేస్తూ నిత్యావసర సరుకులను పంపిణీ చేయటం జరిగింది. పట్టణంలోని ఎల్‌బినగర్, రెడ్డి కాలనీ పద్మశాలీ సంఘం కోశాధికారిగా కొనసాగుతున్న గుండేటి సమ్మయ్య జాతీయ స్థాయి అవార్డు రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు యంయం గౌతమ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బిఎస్‌ఏ జిల్లా అద్యక్షులు ఐలన్న, ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన పండుగ తీజ్‌కు హాజరైన రవిపటేల్

ప్రభాతవార్త, భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19,



దూదేకులపల్లి గ్రామంలో గిరిజన పండుగ తీజ్ ఉత్సవాలను తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి ఎంఎల్‌ఎ అభ్యర్ధి రవిపటేల్ వశిష్ట అతిధిగా గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా రవిపటేల్ మాట్లాడుతూ గిరిజనులు అత్యంత భక్తి శ్రద్దలతో ఆడపిల్లలు, ఇంట్లో కుటుంబ సభ్యులు పండుగను జరుపుకోవటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారని ప్రభుత్వం తీజ్ పండుగను ప్రభుత్వ పండుగగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యల పట్ల తీన్మార్ మల్లన్న టీం ఎప్పుడు కృషి చేస్తుందని, వారికి అండగా నిలుస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని రవిపటేల్ కోరారు.

## నారా భువనేశ్వరికి మద్దతు పలికిన టీడీపీ నేత

ప్రభాతవార్త, భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19,



తప్పుడు కేసులో అక్రమంగా అరెస్ట్ అయి జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మద్దతుగా రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరిని గురువారం భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ మొక్కిరాల జనార్ధన్‌రావు కలిసి తమ సంఘీభావంను తెలియపరిచారు. ఆయన వెంట వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి కందుకూరి నరేష్ ఉన్నారు.

# రాహుల్‌గాంధీ నినాదాలతో మారుమోగిన భూపాలపల్లి

### యూత్ బైక్ ర్యాలీలో పాల్గొన్న రాహుల్‌గాంధీ

### పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ వాదులు

ప్రభాతవార్త, భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19,



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన విజయభేరి యాత్రలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యూత్ ర్యాలీని గురువారం చేపట్టారు. గణపురం మండలం చెల్పూర్ కేటిపిపి అతిధి గృహం నుండి ప్రారంభమైన యూత్ బైక్ ర్యాలీలో సుమారు 3 వేల మంది యువజనులు పాల్గొనగా రాహుల్‌గాంధీ తమ వాహనంలో పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ మీదుగా బాంబులగడ్డ వరకు సాగిన ర్యాలీకి జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాహుల్‌గాంధీతో పాటు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గండ్ర సత్యనారాయణరావు జై కొడుతూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డు కిరుపక్కల నిలబడిన వేలాది మందికి రాహుల్‌గాంధీ అభివాదం చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ సీనియర్ నేతలు భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దనసరి సీతక్క, మాజీ ఎంపీలు మదుయాస్కీగౌడ్, బలరాం నాయక్, సిరిసిల్ల రాజయ్య, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ జనక్‌ప్రసాద్, సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకులు బి రాములు, బి మదుకర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, బుర్ర కోమురయ్య, రాంనేని రవీందర్, తోట సంతోష్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**సింగరేణి కార్మికులతో రాహుల్‌గాంధీ**

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విజయభేరి బస్సు యాత్రలో భాగంగా గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంకు వచ్చిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గండ్ర సత్య నారాయణ రావులు సింగరేణి కార్మికులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలు, పని స్థలాల్లో ఎదురవు తున్న సంఘటనలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించటం జరుగుతుందని, ప్రధానంగా ఆదాయపు పన్ను నుండి మినహాయింపు, పేర్ల మార్పిడి వంటి అంశాలను పరిష్కరిస్తామని రాహుల్‌గాంధీ కార్మికులకు హామీ ఇచ్చారు.

**ర్యాలీలో గాయపడ్డ కొండా సురేఖ**

భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన యూత్ బైక్ ర్యాలీ సందర్భంగా మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ గాయపడ్డారు. బైక్ ర్యాలీలో భాగంగా స్కూటి నడుపుతున్న క్రమంలో వాహనం అదపుతప్పి కింద పడిపోయింది. ఈ సంఘటనలో కొండా సురేఖకు కన్ను, చేతులకు గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించటం జరిగింది.

# కేటికే 5వ గనిలో మహా అన్నదానం

ప్రభాతవార్త, భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19,

శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద గురువారం మహా అన్నదానం కార్యక్రమంను ఆలయ కమిటీ చైర్మన్ దేవరకొండ మదు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరు కాగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంబించగా వేలాది మంది కార్మిక కుటుంబాలు హాజరయ్యాయి. ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, ఏజంట్ రాజశేఖర్, గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్‌కుమార్, అండర్ మేనేజర్ అభిషేక్, పలు సంఘాలకు చెందిన నాయకులు గాజే సాంబయ్య, దోర్నాల తిరుపతి, గట్టు రాజు, కామెర గట్టయ్య, పని రమేష్, వీరయ్య, రమణారెడ్డి, కుమార్, రాయమలు పాల్గొన్నారు.



# రాహుల్, రేవంత్ రాకతో పెరిగిన జోష్

### అగ్రనేతల రాకతో కాంగ్రెస్‌లో పెరిగిన విజయావకాశాలు

ప్రభాతవార్త, భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్19,



భూపాలపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ అగ్రనేతల పర్యటనతో నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెరిగింది. అగ్రనేతల రాకతో భూపాలపల్లి అసెంబ్లీ సీటుపై విజయావకాశాలు పెరిగినట్లు పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సింగరేణి కార్మికులతో మాటమంతి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవటంతో వారికి కొండంత బలంను ఇచ్చినట్లయింది. అంతేకాకుండా రాహుల్‌గాంధీ యువత నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని వారికి ధైర్యంను ఇచ్చారు. రాహుల్ పర్యటనలో దారిపొడువునా నాయకులు, కార్యకర్తలు నినాదాల హోరుతో భూపాలపల్లి ప్రాంతం దద్దరిల్లింది. మరో వైపు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు హాజరు కాగా సింగరేణి కార్మికులు ఘనస్వాగతం పలికారు. గేట్ మీటింగ్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి కేసిఆర్ కుటుంబంతో పాటు బిఆర్‌ఎస్ పాలనను ఎండగట్టగా కార్మికులు పెద్ద ఎత్తున సంతోషం ప్రకటించారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువస్తే కార్మికుల కష్టాలు తీరుతాయని హామీ ఇచ్చారు. మూడు సార్లు ఓడినా ప్రజాక్షేత్రంలో ఉండి కష్టా సుఖాల్లో పాలు పంచుకుంటున్న గండ్ర సత్యనారాయణరావును అధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరగా ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఓ వైపు రాహుల్‌గాంధీ, మరో వైపు రేవంత్‌రెడ్డిలు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికుల్లో నూతనోత్సాహంను తీసుకురావటంతో భూపాలపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి విజయం సాధించటం ఖాయమని ధీమాతో ఉన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమపూజ



*మహబూబాబాద్, అక్టోబర్19, ప్రభాతవార్త*

దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి సేవాట్రస్ట్ వ్యవస్థాపకులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత 22సంవత్సరాలుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమపూజకు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సామూహిక బోజన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి కల్పన, సౌగంధి శ్రీరామ్‌హైమావతి, వీరకుమారి, కళ్యాణి, రజిత, రాధిక, సింధు, తేజస్విని, కృష్ణవేణి, అలేఖ్య, స్వరూప, ఉమ, పుష్ప పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటాలు ఆగవు



*మహబూబాబాద్, అక్టోబర్19, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేదలందరికి ఇళ్లస్థలాలు దక్కేవరకు సిపిఎం పోరాటాలు ఆగవని పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో గుడిసె వాసులతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గుడెసెలు వేసుకున్న పేదలకు ఆయా జిల్లాల కలెక్టర్‌లు చొరవతీసుకొని వారికి పట్టాలు ఇప్పించాలన్నారు. మానుకోటలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గుడిసెవాసులను ఇప్పటి వరకు అనేకసార్లు కూల్చివేయించారని రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న ప్రజాప్రతినిధులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీపట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్ణపుసోమయ్య, యాకయ్య, వెంకన్న, లక్ష్మణ్, జాని, సురేష్, వెంకటాద్రి, ఇందిరా, వినోద, విజయలక్ష్మి, విటల్, వేణు, ప్రియాంక, మనోహర్, ఉపేందర్, అనూష, రోజ, రాజేశ్వరి, వెంకన్న, సునిత, కుమార్, కొమరమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

## యు డేస్ ఎన్‌రోల్‌మెంట్ పూర్తిచేయాలి



*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌జిల్లా యుడేస్ ఎన్‌రోల్‌మెంట్‌లో వెనుకబడిందని త్వరితగతిన యుడేస్ ఎన్‌రోల్‌మెంట్ పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో వాస్తవ విద్యార్థుల సంఖ్యకు వీడియోస్ సంఖ్యలో సరిపోవాలని, రాబోయే మార్చి ఎస్ఎస్‌సి పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థికి ఆధారిత యు డేస్ ఉండాలని లేనివారిని పరీక్షకు అనుమతించబడదన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, ఎంఎన్ఓస్‌లు, ఎంఐఎస్‌సిఓస్‌లు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పూల్‌చంద్, రాము, శ్రీదేవి, ఏసిజి మందుల శ్రీరాములు, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, విజయ్‌కుమారి, ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం, సదయ్య, ఆజాద్ చంద్రశేఖర్, బుచ్చయ్య పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవి కోరం కనకయ్య పూజలు

*గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:*

మండలంలో మర్రిగూడెంలోని శ్రీదుర్గారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగనంలో నిర్వహిస్తున్న శ్రీదుర్గాదేవి శరన్నావరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం భద్రాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ కోరంకనకయ్య అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధనియాకుల రామారావు, గుండా వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరావు, హతిరాం,మల్లిబాబు, మౌజి, బిక్కు, శ్రీను, మంగిలాల్, భూక్య రాంసింగ్, అశోక్, ఎస్‌కె యాకూబ్ పాష, విషోర్, వినోద్, మధు, ప్రణయ్, నవీన్, తదితరులున్నారు.

## వికాస్ విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు



*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతికి నిలయమైన బతుకమ్మ పండుగ ఉత్సవాల సందర్భంగా 6వ రోజు గురువారం వికాస్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బిక్కి వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ బిక్కి ఇందిరలు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ ఉత్సవాలను కళాశాలలో జరుపుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. బతుకమ్మ ఉయ్యాల పాటల్లో అప్యాయత, అనురాగం, ప్రేమతో పాటుగా మహిళల అణిచివేత, దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన సందర్భాలకు సంబందించిన అంశాలను చేర్చి తెలంగాణ గ్రామాల్లో మహిళలు తమ సాధికారితను చాటుకుంటూ పాడిన పాటలు నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దోహదపడ్డాయని అన్నారు. రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వీరన్న, అద్యాపకులు వెంకన్న, సారంగం, యాకన్న, సునిత, ఆసియా, నస్రిన్, వెంకటేశం, కిషన్, శ్రీనివాస్, యుగేందర్, చెపూరి వెంకన్న, బిక్షపతి, నాగరాజు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మున్నేరు టు డోర్నకల్-అర్ధరాత్రి జోరుగా ఇసుక రవాణ



*డోర్నకల్, అక్టోబర్19, ప్రభాతవార్త*

డోర్నకల్‌లో ఇసుక దందా కొనసాగుతూనే ఉంది. రాత్రి 10 అయిందంటే చాలు సమీపంలోని మున్నేరు వాగు నుండి డోర్నకల్ పట్టణానికి ఇసుక మాఫియా ట్రాక్టర్లలో రవాణా చేస్తున్నారు. చీకటి పడగానే అనుమతుల్లేకుండా వందల ట్రాక్టర్‌ల ఇసుక లోడ్‌లు డోర్నకల్‌కు చేరుతున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతా నిఘా ఉంచినా స్థానిక అధికారుల లోపభూయిష్టమో కాని ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. రాత్రి నుండి తెల్లవారే సరికి అక్రమ రవాణాతో ఇసుక మాఫియా లక్షలు గడిస్తున్నారు. ఇంతా జరుగుతుంటే అధికారులు ఎం చేస్తున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు ఎందుకు ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా తమకెంటని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తారో లేక ఇసుక మాఫియా భరతం పడుతారో వేచి చూడాల్సిందే.

## మాదిగల యుద్ధబేరిని విజయవంతం చేయాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్19, ప్రభాతవార్త*

మాదిగల సమస్యల పరిష్కారానికై నవంబర్ 5న తలపెట్టిన మాదగిల యుద్ధబేరి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో సంబందిత గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా మాదిగలు వెనుకబడ్డారని అన్ని రంగాలలో వెనుకబాటుకు గురయ్యారన్నారు. మాదిగల సమస్యల పరిష్కార సాధన దిశగా నవంబర్ 5న ఇందిరాపార్కులో తలపెట్టిన యాదిగల యుద్ధబేరి సభకు మాదిగలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జినక సైదులు, పందుల సంజీవ, కుక్కల సుధ, సిహెచ్.రాధ, సంధ్య, రాజమ్మ, పద్మ, శ్రీనివాస్, సతీష్, గుట్టయ్య, సురేష్, పులి శ్రీను, సతీష్, జయరాజు, కృష్ణ, రాజు, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం



*మరిపెడ, అక్టోబర్19, ప్రభాతవార్త*

గత వారం రోజుల నుండి గుడుంబా స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. బాల్యతండా గ్రామపంచాయతీలో గురువారం మరిపెడ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 1500లీటర్ల బెల్లం పానకాన్ని దోషిం చేసి, 100కేజీల నల్లబెల్లం, 20కేజీల పటిక, 20లీటర్ల గుడుంబాను స్వాదీనపర్చుకొని అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేశారు. సిఐ మాట్లాడుతూ.. నిషేదిత వ్యాపారాలు ఎవరు చేసినా ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. చట్టం దృష్టిలో అందరు సమానులే అన్నారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ దాడుల్లో మరిపెడ ఎస్సైలు పవన్‌కుమార్, ఎన్.జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం పేరిట మోసం చేసిన కేసిఆర్



*మహబూబాబాద్‌టౌన్, అక్టోబర్19, ప్రభాతవార్త*

గత ఎన్నికలకు ముందు డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇప్పిస్తానని సిఎం కేసిఆర్ అధికారంలోకి రాగానే ఆ ఊసే ఎత్తకుండా రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బిజెపి.. ఇంటింటికి ప్రజా ఆశీర్వాద యాత్రలో గురువారం డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరుతో గత ఏనిమిదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు సగం ఇళ్లను మాత్రమే నిర్మించారని అవి కూడా నాణ్యత లోపించి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. గృహలక్ష్మి పేరుతో ఆయా నియోజకవర్గాల నాయకులు తమ అనుచర వర్గానికే పథకాలు కేటాయించి సామాన్య ప్రజలకు మొండిచెయి చూపించారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

*గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:*



నవంబర్1వ తేదిన ఇల్లందులో జరుగనున్న ఆశీర్వద సభకు బారిసంఖ్యలో తరలి విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కోరారు. రానున్న అసెంబ్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో బిఆర్‌ఎస్‌పార్టి సీనియర్ నాయకులు ఆంగోత్ శ్రీకాంత్, మూలమధుకర్‌రెడ్డి,లతో కలిసి పర్యటించి సొసైటి చైర్మన్ వద్లమూడి దుర్గాప్రసాద్, ఇతర నాయకులతో సమావేశమైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న అసెంబ్లి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టి ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ హరిప్రియనాయక్ గెలుపుకు ప్రతి ఒక్కరు కలిసి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నవంబర్1వ తేదిన ఇల్లందులో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారిసంఖ్యలో తరలి సభను విజయవంతానికి కృషి చేయాలన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం

తొర్రూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త

డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బిజెపి మజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. గురువారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఏర్పాటు చేసిన పాలకుర్తి నియోజక వర్గ బుత్ కమిటి అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి క్రియాశీల పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసిందని కానీ కేసీఆర్ కుటుంబం మాత్రమే తెలంగాణ తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. ఓటమి ఎరుగని నాయకుడు అని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతలో పశువులను కొన్నట్లు పక్కపార్టీ వాళ్ళను



బిఆర్ఎస్ పార్టీలో చెర్చుకోవడం మంచి పద్దతి కాదని విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా ఈసారి ఎర్రబెల్లి పాలకుర్తి ప్రజల చేతిలో ఓటమి తప్పదని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన అంతం కావడం ఖాయమని జోష్యం చేప్పారు. ఉచితాల పేరుతో ఓట్లు దండుకోవాలని కేసీఆర్ చూస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఆదరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జనగామ జిల్లా ఇన్చార్జ్ యావ సీతయ్య, కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు దొంగరి మహేందర్, రంగు రాములు, వరుపాటి రాంమోహన్ రెడ్డి, రాజశేఖర్, కన్నయ్య, సాయిని ఝాన్సీ, రచ్చ కుమార్, సోమన్న, నరేందర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లె కుమార్, సురేష్, ఉపేందర్, శ్రీకాంత్, రవి, సుధాకర్, రాజేష్, యాకయ్య, విజయ్ కుమార్, నవీన్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం

**-ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే పార్టీ సీపీయం**

**-వచ్చే ఎన్నికల్లో సీపీయం పార్టీని గెలిపించండి**

**-సీపీయం సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్ పిలుపు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో అభివృద్ధి శూన్యమని ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని, ప్రజల సమస్యలపై నిత్యం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ సీపీయం అని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు సీపీయం పార్టీని ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు డీసీసీబీ మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్ పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో సీపీయం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం షేక్ హుస్సేన్ అహ్మద్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా



యలమంచి రవికుమార్, భద్రాచలం సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పులయ్యలు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని, ఆనాడు ఎమ్మెల్యేలుగా చేసిన ముర్ల ఎల్లయ్యరెడ్డి, కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు చేసిన అభివృద్దే కనపడుతుందని, ప్రస్తుత ప్రభుత్వం చేసింది శూన్యమని వారన్నారు. భద్రాచలం ఉమ్మడి డివిజన్‌లో కరెంటు, వైద్యం, సాగునీరు, త్రాగునీరు కోసం సీపీయం పార్టీకి చెందిన గతంలో చేసిన ఎమ్మెల్యేలు అనేక పోరాటాలు చేసి సాధించిన అభివృద్దే తప్ప ప్రస్తుత పాలకులు చేసింది ఏమీ లేదని వారు ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో సీపీయం పార్టీని గెలిపించాలని, మిగిలిన కొన్ని అభివృద్ధి పనులు చేసే అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఓటర్లను వంభ్యపెట్టిందుకు కొత్తహామీలు, కొత్త పాలసీల పేరుతో ఓటర్లను మభ్య పెట్టాలని చూస్తుందని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దళితులకు మూడెకరాల భూమి, బీసీలకు లోన్లు, గృహలక్ష్మి ఇండ్లు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వారు గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, సర్పంచ్ రాజేష్, సారేపల్లె త్రినాథులు, చుక్కా గణేష్‌రెడ్డి, బైరెత్తి సతీష్, మునలి రాంబాబు, దల్లి వేణు, బాబురావు, కర్రి రవీంద్రకుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్‌రావుకు ప్రజలు విశ్రాంతి ఇవ్వాలి

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి**

తొర్రూరు రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎం కేసిఆర్, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావులు తొమ్మిదేళ్లుగా దోచుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వారికి విశ్రాంతి ఇవ్వాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్.. పల్లెపల్లెకు జానమ్మ కార్యక్రమంలో భాగంగా గురువారం తొర్రూరు మండలంలోని మాటేడు, చర్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావు ఈ ఒక్కసారి గెలిపించండి మరోసారి ఓట్లు అడుగనని ప్రజల ఓట్లు వేయించుకొని పబ్బం గడుపుతున్నాడని



విమర్శించారు. కేసిఆర్ కుటుంబం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుమీద లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందన్నారు. పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావు మిషన్ భగీరథ పేరుతో నాణ్యతలేమి పనులు చేయించి వేలకోట్ల రూపాయలు తన ఖజానాలో వేసుకున్నాడని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి దోచుకోవడమే సరిపోతుందని ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్‌స్థాయి నుండి సైనికుల్లా పనిచేసి పార్టీని విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యనాయక్, మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్, మేకల కుమార్, పిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్‌రావు, వెంగళ్‌రావు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రశాంతి, ముద్దం విక్రమ్‌రెడ్డి, సోమ రాజశేఖర్, మహేష్, రమేష్, యాకయ్య, రాజేందర్, ఇస్తారి, నర్సింహారెడ్డి, బొల్లం రాములు, నవీన్, మధు, రాంబాబు, లింగస్వామి, కొమరయ్య పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

### అన్నపూర్ణదేవి అవతారంలో దుర్గామాత

**మహా అన్నదాన కార్యక్రమం**

నెల్లికుదురు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రంగనాయకస్వామి ఆలయ ఆవరణంలో మండల కేంద్రానికి చెందిన జడ్ కెటగిరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రోత్సవాల్లో భాగంగా 5వ రోజు దుర్గామాత అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా, దుర్గామాత విగ్రహ అవరణలో భక్తులు వల్లపు రాధకృష్ణ లక్ష్మీదంపతులు అందచేసిన మహాన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్‌లు యూత్ సంఘంతోపాటు పలువురు భక్తులతో కలిసి మహన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి సంతోష్‌కుమార్, వల్లపు వెంకటేశ్వర్లు, బచ్చు రమేష్, బచ్చు నాగేశ్వర్‌రావు, గొట్టిముక్కుల నరేందర్‌లతో పాటు జడ్ కెటగిరి యూత్ నిర్వాహకులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో బారీ చేరికలు

తొర్రూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ గురువారం పట్టణ కేంద్రంలోని 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు బొల్లు సందీప్‌తో పాటు మరో 50 మంది తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ సోమరాజశేఖర్ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి వారికి పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షం గౌడ్, నవీన్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు రాజేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### దసరా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

తొర్రూరు రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తాయని అందులో భాగంగా తొర్రూరు మండల ప్రజలు ప్రశాంతంగా పండుగ సంబరాలు చేసుకోవాలని డిఎస్పి వెంకటేశ్వర్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని గుర్తూరు గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికల్లో అన్నిపార్టీల నాయకులు చట్టానికి లోబడి లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, సర్పంచ్ రవీంద్రచారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ప్రతిభా అవార్డుల అందజేత



కేసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త
పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురవారం మండల కేంద్రంలోని ఆ సంఘ భవనంలో పద్మశాలి ప్రతిభా అవార్డులను అందజేసారు. మండల వ్యాప్తంగా చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థులకు ఈ అవార్డులను అందజేసారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు సామల నరసయ్య, కేసముద్రం ఎస్ఐ కోగిల తిరుపతిలు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. భవిశ్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సంపాదించి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. పిల్లలను తమ చదువుల్లో ప్రోత్సహించే విధంగా ప్రద్మశాలి ప్రతిభా అవార్డులు అందజేయడం ముదావహమని అన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ మెడికల్ సీటు సాధించిన దేవులపల్లి హర్షిత, బిటెక్, ఎంసిఎ, డిగ్రీ, ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు మామిడాల సాత్విక్, రాపాక వివేక్, బేతు షాహిని, మామిడాల ప్రజ్ఞ, గుడ్ల కార్తిక్, బేతు శరణ్య, గుడ్ల సాత్విక్, మిడతనపల్లి రాహుల్, మామిడాల మహేష్, మౌనిక, సాంబారి ప్రకాష్‌లకు ఎస్ఐ తిరుపతి చేతుల మీదుగా ప్రతిభా అవార్డులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మామిడాల శ్రీనివాస్, చిలక నర్సయ్య, చెలమల్ల కిరన్, సామల రమేష్, మిడతనపల్లి ప్రకాష్, అందే రంజిత్, యాదగిరి, శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకకు ఏర్పాట్లు

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త
మరో రెండు రోజుల్లో జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకకు గ్రామాల్లోని బతుకమ్మ ఘాట్లు ముస్తాబవుతున్నాయి. ఈనెల 14 నుండి బతుకమ్మ వేడుకలు ప్రారంభం కాగా ఈనెల 22న సద్దుల బతుకమ్మ వేడుక జరగనుంది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బతుకమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి ఉండగా ఆయా ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. బతుకమ్మలతో తరలి వచ్చే మహిళలు ఆట పాటలతో వేడుక నిర్వహించేందుకు డోజర్లను ఉపయోగించి బతుకమ్మఘాట్ మైదానాలను శుభ్రం చేయిస్తున్నారు. మొరం, క్రషర్ డస్ట్ ఉపయోగించి గోతులు లేకుండా చదును చేయిస్తున్నారు. బతుకమ్మ విగ్రహాలకు రంగులు వేయించి అవి కొత్తగా మెరిసిపోయే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రెండు రోజులుగా ఈ పనులను చేపట్టి కొనసాగిస్తున్న క్రమంలో గూడూరులోని పాకాలవాగు వంతెన వద్ద ఉన్న బతుకమ్మఘాట్ వద్ద కూడా మైదానం చదను చేసే పనులు గురువారం నుండి చేపట్టారు. భారీ సంఖ్యలో తరలివచ్చే మహిళలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ముందస్తు ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. సద్దుల బతుకమ్మ ఆడే అన్ని చోట్ల విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు.



# అయ్యప్ప ఆలయంలో పంచలోహ తాపడం పనులు పూర్తి



కేసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో చేపట్టిన ఏకశిల పదునెట్టాంబడికి పంచలోహ తాపడం పనులు గురువారం నాటితో పూర్తయ్యాయి. ఇక్కడ నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో గత సంవత్సరం ఫిబ్రవరి మాసంలో దేవాలయ యంత్ర విగ్రహ ప్రతిష్ట జరగగా ఈ ఆలయం తెలంగాణ రాష్ట్రంలోనే శ్రీచక్ర సహిత ఏకశిలా పదునెట్టాంబడి కలిగిన రెండవ దేవాలయంగా పేరుగాంచింది. ప్రతిష్ట జరిగిన మొదటి సంవత్సరంలోనే వెయ్యి మంది వరకు భక్తులు ఈ ఆలయంలో అయ్యప్ప దీక్ష మాలలు ధరించడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటి వరకు దాతల సహాయసహకారాలతో ఎన్నో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా 54 మంది దాతల ద్వారా సేకరించిన విరాళాలతో రూ.18 లక్షల అంచనా వ్యయంతో పదునెట్టాంబడి, ధ్వజస్థంభంతో పాటు ద్వారపాలకుల విగ్రహాలకు పంచలోహ తాపడం పనులు చేపట్టగా అవి పూర్తయినట్లు తెలిపారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన స్థపతి రామ్‌కుమార్ వారి శిశ్యబృందంతో ఈ పనులు పూర్తి చేసారన్నారు. ఆలయంలో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని, దాతలు సహకరిస్తే ఆ పనులు కూడా పూర్తవుతాయని ఆలయ కమిటీ చైర్మన్ ఓలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకబిరెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వరావులు కోరారు.

# వివిధ రూపాల్లో దుర్గామాతకు పూజలు



గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నాటితో ఐదవ రోజుకు చేరుకున్నాయి. మండలంలో పలు చోట్ల ఈ ఉత్సవాలు నిర్వహిస్తుండగా అమ్మవారిని రోజుకో అవతారంతో నిర్వాహకులు పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం అమ్మవారిని వివిధ రూపాల్లో భక్తులు కొలుచుకున్నారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉత్సవ మండపం వద్ద దుర్గామాతను మహాచండీదేవి అవతారంలో పూజలు నిర్వహించగా గూడూరులోని దుర్గా బేకరి వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అమ్మవారిని లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులు కొలుచుకున్నారు. మరి కొన్ని చోట్ల స్వర్ణకమలాలంకృత దుర్గాదేవిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో, గూడూరులోని శివాలయం, సాయిబాబా మందిరంలో కూడా దుర్గామాతకు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు.

గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఉత్సవ మండపాల వద్ద అన్నదానం



గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల వద్ద గురువారం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని దుర్గా బేకరి ముందు ప్రధాన రహదారిపై నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపం వద్ద గురువారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో కూడా ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించి వెళ్లారు.

## కొనసాగుతున్న దుర్గామాత ఉత్సవాలు



కేసముద్రం రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త
దుర్గామాత నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభ వంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మండలంలోని కల్వల గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు తోనుపునూరి సాయి కృష్ణ తన జన్మదినోత్సవం సందర్భంగా ఉత్సవకమిటీ వారికి రూ.25 116 చందా రూపంలో చెల్లించి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయికృష్ణ దంపతులను ఉత్సవ కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎదునూరి నరేష్, సంతోష్, మేకపోతుల మనిష్, గణేష్, సామల రాజు, కిరణ్, యాకన్న, బాలకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మెపా నియోజకవర్గ అధ్యక్షునిగా మహేష్

కేసముద్రం రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) మహబూబాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన సింగని మహేష్‌ముదిరాజ్‌ను నియమించినట్లు మెపా రాష్ట్ర కమిటీ సభ్యుడు కెవి రమణముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ తనకు నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రధానకార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ యువత విద్య, ఉపాధి, సాధికారత కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.

# నగదు సరఫరాపై పకడ్బందీ నిఘా ఉంచాలి

**మొదటి పేజీ తరువాయి :**

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. రోజువారిగా విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించి ఎలాంటి రషీదు లేకుండా రూ.50వేలకు మించి నగదు ఉంటే వాటిని వెంటనే సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలన్నారు. అక్రమంగా రవాణా అవుతున్న లిక్కర్‌ను సీజ్‌చేసి కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, ఎన్నికల్లో గొడవలు సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎస్పిలు రోజు గ్రామాలను సందర్శించి ముందస్తు సమాచారం తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల్లో బెల్టుషాపులపై నిఘా ఉంచాలని, బెల్టుషాపులను నిర్వహించ కుండా పూర్తి అడ్డుకట్ట వేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించా లన్నారు. ఎన్నికలను ఇన్సిడెంట్ ఫ్రీగా జరిగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.



# కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడడం ఖాయం

**-దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు,**

*పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్‌రావు పెూచ్చరించారు. గురువారం పరకాలలోని జీఎన్ఆర్ గార్డెన్‌లో పట్టణ బిజెపి అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఆయా పార్టీలకు చెందిన నేతలు బిజెపిలో చేరారు. పార్టీకి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రఘునంతన్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి అవతరిస్తోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసినా సీఎం కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారన్నారు. ఇదే విషయాన్ని ప్రజలు నమ్ముతున్నారని వ్యాఖ్యానించారు. బిజెపినే ప్రత్యామ్నాయ పార్టీగా భావిస్తున్నారన్నారు. గ్రామ గ్రామాన యువకులు కథానాయకులు అయితే తెలంగాణరాష్ట్ర అభివృద్ధి నిరోధకుడైన కేసిఆర్ కనపడకుండా పోతాడని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు కాకతీయుల కాలంలో ఎన్నో చెరువులను తవ్వించిన ఘనత ఉందని వాటన్నిటి పైన మిషన్ భగీరథ పేరుతో కేసిఆర్ నాలుగు జెసిబిలు, రెండు ట్రాక్టర్లతో మట్టి అమ్ముకొని తెలంగాణ ఆస్తులను కొల్లగొడుతున్నాడని అన్నారు. తెలంగాణ వస్తే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే కేసిఆర్ కుటుంబంలో ఆరు ఉద్యోగాలు వచ్చాయని మనందరికీ మొండి చెయ్యి చూపెట్టాడని ఎద్దేవా చేశారు. విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకుంటే ప్రతి పరీక్ష వాయిదా వేస్తూ పిల్లల జీవితాలు ఆగం చేస్తున్నాడని, మొన్నటికి మొన్న కానిస్టేబుల్ ఉద్యోగాలు కోరుగ్గఓ స్టే తెప్పించి ఆపి విద్యార్థుల జీవితాలను ఆగం చేశాడని దుయ్యబట్టారు. ఆరోజుల్లో 200 పింఛన్ వస్తే గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండేవి కాదని, ఈ రోజు 2000 పింఛన్ ఇస్తే 2000 బెల్ట్ షాపులు ప్రతి గ్రామంలో వెలిసిన ఘనత మన కేసిఆర్‌దని అన్నారు. రెండువేల పింఛన్‌తో ఆలుమగలకు, అత్తమామలకు గొడవలు అవుతున్నాయని బిజెపి ప్రభుత్వం రావడంతోనే ఇంట్లో ఇంద్దరికి పింఛన్ ఇచ్చే బాధ్యత మాది అని గుర్తు చేశారు. కేసిఆర్‌ను ఎట్ల ఓడించాలో ప్రజలందరు ఆలోచించి తీర్మాణం చేసుకోవాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గంలో తన అనుచరులను కూడా మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఎంత మందికి డబుల్‌బెడ్ రూమ్‌లు కట్టించాడని ప్రశ్నించారు. ఇలాంటి ఎమ్మెల్యే పరకాలకు అవసరం లేదని గరీబోళ్ల కోసం పనిచేసే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు.



# కేయూ జంతుశాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య షమితా

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



కేయూ జంతుశాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య జి.షమితా ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులుజారీచేశారు. ఆచార్య షమితా ప్రస్తుత విభాగాధిపతి డాక్టర్ మామిడాల ఇస్తారి నుంచి గురువారం బాధ్యతలు స్వీకరించారు. షమితా గతంలో విభాగాధిపతిగా, పార్యప్రణాళిక అధ్యక్షురాలుగా మహిళ అధ్యయన కేంద్ర సంచాలకులుగా, జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్‌గా పనిచేశారు. ప్రస్తుతం విశ్వ విద్యాలయ కేంద్ర గ్రంథాలయ ఇన్‌చార్జిగా, అకాడమిక్ ఆడిట్ డీన్‌గా కొనసా గుతున్నారు. అదేవిధంగా షమితా పర్యవేక్షణలో నలుగురు పరిశోధకులుగా తమ డాక్టరేట్ పూర్తిచేశారు. 64పైగా పత్రాల ముద్రితం జరిగింది. మూడు మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టులు పూర్తిచేశారు. 130 సెమినార్‌లలో పత్రాలు సమర్పించారు. పది జాతీయ సదస్సులు నిర్వహించారు. అంతర్జాతీయ సదస్సులలో పత్రాల సమర్పణ నిమిత్తం అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఫ్రాన్స్, అరబ్ దేశాలు సందర్శించారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు ఆమెను అభినందించారు.

# కేసీఆర్ చేతులమీదుగా బీఫామ్ తీసుకున్న కడియం శ్రీహరి

*జనగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం గులాబీ దళపతి, భారత రాష్ట్ర సమితి అధ్య క్షుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫామ్ అందు కున్నారు. ఈసందర్భంగా కడియం శ్రీహరికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలియచేశారు.

# సింగరేణి కార్మికుల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి :**

పొక్కలు దొరుకుతాయనో సంబంధిత అధికారిని బదిలీ చేయటం లేదన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ ప్రభుత్వం జెన్‌కో, ట్రాన్స్‌కో ట్రాన్స్‌పోర్ట్ చేయగా నేటి వరకు వేల కోట్ల బకాయిలను ఎందుకు చెల్లించటం లేదన్నారు. సీఎం కేసిఆర్ విధానాల వలన జెన్‌కో, ట్రాన్స్‌కో దివాళా తీసిందని, 2015లో గనుల ప్రవేటీకరణకు అప్పటి బిఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలికి ఓటింగ్‌లో పాల్గొన్నారని, తాడిచర్ల ఓపెన్‌కాస్టులో సీఎం కేసిఆర్ కుటుంబానికి వాటా ఉందని ఆరోపించారు. నైనీ బ్లాక్‌ను అదానీ ఇతరులకు అప్పగించటకు సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అడ్డుకున్నారని, ఈ క్రమంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలవటం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపుతో పాటు పేర్ల మార్పిడి, మెడికల్ రియంబర్స్‌మెంట్ వంటి అనేక హక్కులు రావాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని కోల్‌బెల్ట్



ప్రాంతంలోని 15 అసెంబ్లీ, 3 పార్లమెంట్ స్థానాల్లో నూరు శాతం గెలిపిస్తే సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని



అన్నారు. 2009, 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు సార్లు వరుసగా ఓడిపోయిన గండ్ర సత్యనారాయణరావును ఈ సారి ఎన్నికల్లో గెలి పించాలని కోరారు. ఎన్నికల్లో ఓడి పోయినప్పటికి ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తున్న సత్యనారాయణరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. సింగరేణిలో ఎన్నికలు నిర్వహిస్తే ఎక్కడ ఓడిపోతామనే కారణంతో ఎన్నికలను జరిపించుటకు ముందుకు రావటం లేదని, సింగరేణిలో ప్రశ్నాపత్రాల లీకు వంటి అనేక అక్రమాలు జరుగుతున్నాయని, సింగరేణి పరిశ్రమ బాగుపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని రేవంత్‌రెడ్డి కోరారు. అంతకుముందు ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతుండగా సీఎం కేసిఆర్ ఓసీపీలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను గండికొడుతున్నారని ఆరోపించారు. తాడిచర్ల బ్లాకులో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ ప్రవేట్ వారికి అప్పగించినందున ఉద్యోగాలు రాకుండా పోయాయని, సింగరేణి పనులు చేపడితే స్థానికులకు అవకాశాలు పెరుగుతాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ హయాంలో బిఐఎఫ్ఆర్‌కు పోయిన సింగరేణి పరిశ్రమను లాభాల బాటలో పయనింపచేసుటకు చర్యలు చేపట్టిందని, అటువంటి పరిశ్రమను తిరిగి ప్రవేట్ సంస్థలకు అప్పగించుటకు బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. సింగరేణి పరిశ్రమ మనుగడ కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని శ్రీధర్‌బాబు కార్మికులను కోరారు. భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ మట్టిలో కలిసేంత వరకు ప్రజల సేవ చేసేందుకు సిద్దంగా ఉన్నానని, పదవుల కోసం పనిచేయటం లేదని, మూడు సార్లు ఎంఎల్ఎగా పోటీ చేసి ఓడిపోయినప్పటికి ప్రజల మధ్యన ఉండి పనిచేస్తున్నా అన్నారు. సింగరేణి కార్మికుల సౌకర్యాలు, సదూపాయాల కల్పన జరగాలంటే ఈ సారి తనకు ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు పనిచేస్తామన్నారు. ఈ గేట్ మీటింగ్‌కు కార్మికులు, ఐఎన్‌టియుసి నాయకులు పెద్ద ఎత్తున తరలి రాగా మాజీ ఎంపీలు మదుయాస్కీగౌడ్, బలరాంనాయక్, సిరిసిల్ల రాజయ్య, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ జనక్‌ప్రసాద్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వసునూటి రాజేందర్, భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకులు బి రాములు, బి మదుకర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, బుర్ర కొమురయ్య, రాంనేని రవీందర్, తోట సంతోష్, పిప్పాల రాజేందర్, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రేవంత్‌రెడ్డి సమక్షంలో భూపాలపల్లి పట్టణంకు చెందిన చల్లూరి సమ్మయ్య పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు.

